

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 159 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 16 అక్టోబర్ 2025 | వెల : 4/-

### 18న బీసీ సంఘాల బంద్‌కు

## బీఆర్ఎస్ మద్దతు

- బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ
- బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది
- గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది
- కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు.
- పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది
- బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాం.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది చిత్తశుద్ధి లేని శివ పూజ లాంటిది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన పనిని శాసన సభలో చేసి.. నెపాన్ని ఇతరుల మీద తోసేసే కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. బీసీ ఐకాస ధర్నాకు బీఆర్ఎస్ నైతిక మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీసీ జేఏసీ - మిగతా3లో





## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

- ఇస్రో చీఫ్ నారాయణన్
- 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉంది
- 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుంది

### రిజర్వేషన్లు తేలిన తర్వాతే

# ఎన్నికలు

- హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం.
- తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీవల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే.
- పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం




హైదరాబాద్

హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్థానికసంస్థల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపో?తే , చేసిందంతా వృథా - మిగతా3లో



## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?

- ఆప్షన్ ఇవ్వలేమన్న కేంద్రం
- కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య
- “అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి

## భారత్‌పై పనిచేయని టారిఫ్

- డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు
- ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు
- అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది
- మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది



## 57 మంది అభ్యర్థులతో జేడీయూ తొలి జాబితా

- సీట్ల కేటాయింపు విషయంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌ఎడీఏ)లో తర్జన భర్జనలు
- ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు
- రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విజయ్ కుమార్ చౌదరి.. సరాయ్ రంజన్ నుంచి పోటీ చేయనున్నారు



### బీజేపీ ఆఫీసులో ఉద్రిక్తత..

## తన్నుకున్న నేతలు

- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతల ఆదిపత్య పోరు
- ఆర్.కృష్ణయ్య వర్గీయుల మద్య ఆదిపత్య పోరు
- ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్న వైనం



హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రాష్ట్ర బీజేపీ ఆఫీస్‌లో బీసీ నేతల మధ్య కొట్లాట తీవ్ర కలకలం రేపింది. తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య.. ఎదుటే నేతలు ఇలా తన్నుకోవడం విశేషం. దీంతో, ఈ ఘటన తీవ్ర చర్చకు దారి తీసింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య వర్గీయుల మద్య ఆదిపత్య పోరు బగ్గుమంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చినుకు చినుకు గాలివానై తారా స్తాయికి చేరుకుని ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్నారు. ఆర్.కృష్ణయ్య వర్గీయులయిన బీసీ సంఘము నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ బిజెపి రాష్ట్ర అద్యక్షులు ఎన్.రామచంద్ర రావు తో ఫోటోలు దిగే సమయం లో ఆదిపత్య పోరు కొట్టొచ్చినట్లు కనబడింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ను సంఘం - మిగతా3లో

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# కొత్త చిక్కు




- ఈ కేవైసీ ఉంటేనే బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు!
- సాంకేతిక లోపంతో ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు
- ఈ కేవైసీ పొందిన బ్యాంకు ఖాతాలకే సాయం అందిస్తున్న ప్రభుత్వం
- పలు కారణాలతో బ్యాంకు అకౌంట్‌ను హెూల్డ్‌లో పెట్టిన అధికారులు

హైదరాబాద్

ఇందిరమ్మ లబ్ధిదారులకు సాంకేతిక లోపం చిక్కులు తెచ్చిపెడుతోంది. పనులు ప్రారంభించే ముందు యాప్‌లో ఏ బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేశారో వాటిలోనే రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా సాయం డబ్బులను విడుదల చేస్తోంది. గత కొద్ది రోజులుగా ఈ కేవైసీ పొందిన బ్యాంకు ఖాతాలకే ప్రభుత్వం సాయం అందిస్తోంది. దానికి ఫలితంగా లబ్ధిదారులు ముందుగా అందించిన బ్యాంకు ఖాతాలకు కాకుండా ఈ కేవైసీ పొందిన ఖాతాల్లోనే (లబ్ధిదారుడి ఆధార్‌తో అనుసంధానమైన వేరే ఖాతా) జమ చేస్తుండటంతో లబ్ధిదారుల కు చిక్కులను తెచ్చిపెట్టినట్లయింది. ఈ కేవైసీ పొందిన కొన్ని ఖాతాలు ఉపయోగించడం లేదని, మరికొన్ని అప్పులు - మిగతా3లో



## వ్యూహకర్త వ్యూహం.. సొంతింట్లో క్లిక్ అవుతుందా?

- ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు
- ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.
- సరికొత్త రాజకీయ పంథాతో బిహారీల్లో ఆశలు చిగురించే ప్రయత్నం చేస్తున్నారు పీకే

## కేసీఆర్‌పై పోరుబాట!



- నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా.. కవిత సంచలన ప్రకటన
- జాగృతి జనం బాట పేరుతో యాత్ర.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుంది
- ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటాం
- జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతా
- సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటాం

# వ్యూహకర్త వ్యూహం.. సొంతింట్లో క్లిక్ అవుతుందా?

అనేక పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇటీవల ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగిన ఆయన.. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి స్వరాష్ట్రం బిహార్‌లో పోటీకి సిద్ధమయ్యారు. పార్టీ విజయం కోసం వ్యక్తిగత పోటీకి దూరమయ్యారు. ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.



**ఆ పార్టీలదే హవా..!**

దశాబ్దాలుగా బిహార్‌లో కొన్ని పార్టీల హవానే కొనసాగుతోంది. లాలూ కుటుంబం దాదాపు పదమూడేళ్లు పాలించగా.. నీతీశ్ కుమార్ 18 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పటికీ అభివృద్ధి విషయంలో బిహార్ వెనుకంజలో ఉందనే నివేదికలు ఉన్నాయి. నిరుద్యోగం, వలసలు, అభివృద్ధికి సంబంధించి పార్టీలవి రొటీన్ ప్రకటనలే. ఇటువంటి సమయంలో సరికొత్త రాజకీయ పంథాతో బిహారీల్లో ఆశలు చిగురించే ప్రయత్నం చేస్తున్నారు పీకే. కులం, కుటుంబ రాజకీయాల నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూ.. నిరుద్యోగం, సుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల తన వ్యూహాలకు మరింత పదునుపెట్టిన ఆయన.. డిప్యూటీ సీఎం సహా అగ్రనేతల అవినీతిపైనా తీవ్ర ఆరోపణలు చేసి రాజకీయాలను మరింత వేడెక్కించారు.

**పాదయాత్రతో మొదలుపెట్టి..**

ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికినట్లు ప్రకటించిన పీకే.. రెండు, మూడేళ్ల క్రితం నుంచే బిహార్‌పై శ్రద్ధ పెట్టారు. 2022లో పశ్చిమ చంపారన్ జిల్లాలో పాదయాత్ర చేపట్టి.. వందల కి.మీ తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులను కళ్లారా చూసే ప్రయత్నం చేశారు. అత్యంత పేద, బలహీన రాష్ట్రంగా ఉన్న బిహార్ రూపురేఖలను మార్చాలని నిశ్చయించుకున్నానని అప్పట్లో చెప్పారు. ఏడాది క్రితం.. (అక్టోబర్ 2, 2024) జన్‌సురాజ్ పార్టీని స్థాపించారు. సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పరిచయం చేశారు. స్థానిక పార్టీలు సామాజిక వర్గాల చుట్టూనే ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తుంటాయి. యాదవ్ (14శాతం), కుష్వాహా (4.2 శాతం), బ్రాహ్మణులు (3.6శాతం), కుర్మీ, భూమిహార్లు ప్రధాన కులాలుగా ఉన్నాయి. రాష్ట్ర రాజకీయాలు కొందరి చేతుల్లోనే బందీగా ఉన్నాయని ఆరోపిస్తున్న పీకే.. వంశపారపర్య రాజకీయాలు, మాఫియా, పార్టీలు మారే అవినీతిపరులు, నేరస్థులు రాష్ట్రానికి శాపంగా మారారని చెబుతున్నారు.

# భారత్‌పై పనిచేయని టారిఫ్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు. అయితే ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 6.4 శాతం ఉంటుందని అంచనా వేశారు. మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది, దాంతో అమెరికా విధిస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొని భారత్ మరింత ముందుకు వెళ్తుందని స్పష్టమైంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తన తాజా ప్రపంచ ఆర్థిక నివేదికలో 2026-27 సంవత్సరానికి వృద్ధి రేటు అంచనాను 0.2 శాతం తగ్గించి 6.2 శాతానికి పరిమితం చేసింది. 'జూలై ప్రపంచ ఆర్థిక నవీకరణ నివేదికతో పోలిస్తే, 2025 వృద్ధి రేటు అంచనా పెరిగింది' అని తన నివేదికలో ఐఎంఎఫ్ పేర్కొంది. నివేదిక ప్రకారం 'మొదటి త్రైమాసికంలో బలమైన వృద్ధి చూపింది. ఆగస్టు నుంచి భారతదేశం నుంచి దిగుమతులపై అమెరికా సుంకాలు పెంచింది. మొదట 25 శాతం టారిఫ్ విధించారు ట్రంప్. ఆపై రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపలేదన్న కారణంగా మరో 25 శాతం టారిఫ్ విధించారు. దీనితో పాటు 2026 ఆర్థిక వృద్ధి రేటు కాస్త తగ్గుతుందని' అంచనా వేసింది. ఏప్రిల్-జూన్ మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7.8 శాతంగా ఉంది. ఇది ఐదు త్రైమాసికాల్లో అత్యధికం. ఈ నెల ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఉఆఖ వృద్ధి రేటును 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది.



భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని కూడా పేర్కొంది. జూలైలో భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాను సవరించింది. 2025, 2026 రెండింటికీ 6.4 శాతానికి పెంచింది. అదే సమయంలో ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక విధానంలో ఆర్థిక వృద్ధి రేటు 2025కి 6.2 శాతం, 2026కి 6.3 శాతం ఉంటుందని అంచనా వేసింది. ద్రవ్య నిధి సంస్థ ప్రపంచ వృద్ధి రేటు 2024లో 3.3 శాతం నుండి 2025లో 3.2 శాతానికి తగ్గుతుందని.. 2026లో 3.1 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. జూలై ప్రపంచ ఆర్థిక దృక్పథ నివేదికలో వ్యక్తం చేసిన అంచనా కంటే ఎక్కువ. మొత్తంమీద అక్టోబర్ 2024 ప్రపంచ ఆర్థిక దృక్పథంలో విధాన మార్పులకు ముందు చేసిన అంచనా కంటే ఇది 0.2 శాతం తక్కువ. ద్రవ్య నిధి సంస్థ అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు 2024లో 4.3 శాతం ఉండగా, 2025లో 4.2 శాతానికి, 2026లో నాలుగు శాతానికి దిగొస్తుంది అంచనా వేసింది

**భారత్ సాయం అవసరం**

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందు కోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి

**వాషింగ్టన్:** అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని ఆశిస్తున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో చైనాను టార్గెట్ చేసి.. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆరోపణలు గుప్పించారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ తాజాగా ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'అమెరికా ప్రపంచ శాంతి, ఆర్థిక స్థిరత్వం కోసం కృషి చేస్తోంది. ఇదే సమయంలో చైనా ప్రపంచంలో వార్ ఎకానమీకి ఫైనాన్స్ చేస్తోందని ఆరోపించారు. అరుదైన ఖనిజాల ఉత్పత్తి, సరఫరాపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యాన్ని అడ్డుకోవడంలో భారత్, యూరోపియన్ దేశాలు అమెరికాతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. అయితే, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ సామగ్రి తయారీలో ఈ ఖనిజాలు కీలక



పాత్ర పోషిస్తున్నాయి. చైనా ఈ వనరులలో దాదాపు 70% సరఫరాను నియంత్రిస్తుండటంతో, అమెరికా దీనిని వ్యూహాత్మక ముప్పుగా చూస్తోంది. ఇక, అక్టోబర్ 9 నుంచి అరుదైన ఖనిజాల ఎగుమతులకు అనుమతులు తప్పనిసరి చేస్తూ చైనా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. ఆయన మాటల్లో స్పష్టంగా చైనాపై వ్యతిరేక ధోరణి కనిపించింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదాలు, సాంకేతిక పరమైన పోటీ, దక్షిణ చైనా సముద్రం వివాదం వంటి అంశాలు ఇప్పటికే ఉద్రిక్తతలను పెంచాయి. ఇప్పుడు అరుదైన ఖనిజాల విషయం కూడా ఆ వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. అమెరికా ఈ వనరుల సరఫరాను చైనా నుండి స్వతంత్రంగా మార్చుకునే ప్రయత్నంలో ఉంది. భారత్ ఈ రంగంలో విస్తారమైన వనరులు కలిగి ఉండటంతో, అమెరికా వ్యూహాత్మకంగా భారత్ వైపు మొగ్గు చూపుతోంది. మరోవైపు, అమెరికా ఇటీవల భారత్‌పై కొన్ని ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించడం, వాణిజ్య పరమైన అడ్డంకులు సృష్టించడం విమర్శలకు దారితీసింది. టారిఫ్‌లతో భారత్ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తూనే, చైనాపై పోరులో మద్దతు కోరడం విరుద్ధ ధోరణిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. అయినప్పటికీ, ఖనిజాల రంగంలో భారత్ భాగస్వామ్యం అమెరికాకు వ్యూహాత్మకంగా అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు.

**బస్తర్‌లో...!**

మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.



## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

భారత అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఇస్రో చీఫ్ వీ నారాయణన్ తెలిపారు. వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ తయారీ వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నట్లు వెల్లడించారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2040లో వికసిత భారత్ దూతగా భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణ్ తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు.

## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?



దిల్లీ: దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనికి ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. "అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలింది" అని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. "కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారింది" అని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

## 57 మంది అభ్యర్థులతో జేడీయూ తొలి జాబితా



**పట్నా:** బీహార్‌లో నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. సీట్ల కేటాయింపు విషయంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌ఎడీఏ)లో తర్జన భర్జనలు జరుగుతుండగా, ఇదే సమయంలో సీఎం నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) బుధవారం 57 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే కీలక అభ్యర్థుల్లో సోన్‌బార్సా నుండి రత్నేష్ సదా, మోర్వా నుండి విద్యాసాగర్ నిషాద్, ఎక్మా నుండి ధుమల్ సింగ్, రాజ్‌గిర్ నుండి కౌశల్ కిషోర్ ఉన్నారు. ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విజయ్ కుమార్ చౌదరి.. సరాయ్ రంజన్ నుంచి పోటీ చేయనున్నారు. ఆలంనగర్ నుంచి నరేంద్ర నారాయణ్ యాదవ్, బీహారీగంజ్ నుంచి నిరంజన్ కుమార్ మెహతా, సింగేశ్వర్ నుండి రమేష్ రిషి దేవ్, మాధేపురా నుండి కవితా సాహా, మహిసి నుండి గండేశ్వర్ షా, కుశేశ్వరస్థాన్ నుంచి అతిరెక్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగనున్నారు. ఇతర ప్రముఖ అభ్యర్థుల విషయానికొస్తే అనంత్ కుమార్ సింగ్ (మొకామా), శ్యామ్ రజక్ (ఫుల్వారీ), కౌశల్ కిషోర్ (రాజ్‌గిర్), ధుమల్ సింగ్ (ఎక్మా), మహేశ్వర్ హజారీ (కళ్యాణ్‌పూర్), రత్నేష్ సదా (సోన్‌బర్సా), సంతోష్ కుమార్ నిరాలా (రాజ్‌పూర్), మదన్ సాహ్ని (బహదూర్‌పూర్), శ్రీష్వా సింఘ్‌పూర్‌పూర్), (గ్రైఘాట్) విద్యా సాగర్ సింగ్ నిషాద్.. మోర్వా నుంచి పోటీ చేస్తున్నారు.

## త్వరలో వందేభారత్ 4.0

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**ఇంటర్నెట్‌డెస్క్:** భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

# కేసీఆర్‌పై పోరుబాట!

**హైదరాబాద్:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.

**అది కరెక్ట్ కాదు...**

కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.



**కుట్రతో బయటకు పంపారు...**

జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు.

**ప్రభుత్వంపై విమర్శలు..**

ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

**రాజీనామాపై...**

'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

**యాత్ర పోస్టర్ విడుదల**

జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

# 18న బీసీ సంఘాల బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో సమావేశమైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

బీసీ రిజర్వేషన్లకు మా పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చింది. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా మా పార్టీ తరఫున నిలదీస్తూనే ఉంటాము. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని మా పార్టీ తరఫున సపోర్ట్ చేస్తాము. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.




కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాము.

ప్రధానమంత్రి స్వయంగా ఓబీసీ కాబట్టి, ఆయనకి బీసీ రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి ఉంటే మంచిది. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా మా నలుగురు రాజ్యసభ ఎంపీలు ఓటు వేసేది మొదట బీఆర్ఎస్ పార్టీయే. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్‌తో పేపర్ కరెక్షన్

**హైదరాబాద్ :** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. అత్యాధునికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివరాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లకీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు. ఇందుకోసం లిలిలి.ణతీజీటవఎవ.జీతి.ఇఁనీఎ అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది. శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో 'గ్రేడ్ మీ ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగిం ది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ యాజమాన్యం అంటుంది.అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారథ్యంలో అర్వాంచ్ అనే కంపెనీ పేరుతో 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చం టున్నారు. ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. భారతదేశంలో కూడా 'గ్రేడ్ మీ



ఏఐ'ను విస్తరిస్తున్నట్లు శ్రీగాయత్రి హైస్కూల్ ప్రతినిధులు తెలిపారు

## బీజేపీ ఆఫీసులో ఉద్రిక్తత.. తన్నుకున్న నేతలు

-మొదటిపేజీ తరువాయి

జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అనుచరుడు ఫోటోలు దిగే సమయం లో గుజ్జ కృష్ణ ను హోదాను మరిచి పక్కకు తోసాడు.జూనియర్ అయ్యి ఉండి ఫోటోలకు ఎలా ముందుకి వెళ్తావు అంటూ ఒక్కరిపై ఒక్కరు అరుస్తూ పక్కకు తోయగా,వెంటనే స్పందించిన గుజ్జ కృష్ణ అనుచరుడు తోసిన వ్యక్తి పై దాడికి పాల్పడం తో పరిస్థితి ఉద్రుతంగా మారి ఒకరిపై ఒక్కరు చేయి చేసుని నానా భీబస్తం సృష్టించారు. వెంటనే స్పందదించిన బిజెపి రాష్ట్ర అద్యక్షుడు రామచంద్రా రావు జోక్యం తో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 18 న బంద్ కు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు బిజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.రామచంద్ర రావు, ఆర్ కృష్ణయ్య ముందే గొడవ అవ్వడం గమనార్హం

## రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించే?ందుకు వ్యూహా?త్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కో?ర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయా?ల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్దానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వే?షన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధా?రంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్దతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్దించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్దానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్దానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్విహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపధ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్దానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త చిక్కు

-మొదటిపేజీ తరువాయి

చెల్లించనుందున బ్యాంకు అధికారులు ఖాతాలు ఉపయోగించడం లేదని, మరికొన్ని అప్పులు చెల్లించనుందున బ్యాంకు అధికారులు ఖాతాలను హెూల్డ్?లో పెట్టడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాసిపేట మండలం బుగ్గగూడెం గ్రామానికి చెందిన పెద్దులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం స్లాబ్? వరకు పూర్తయింది. ప్రభుత్వం నుంచి వచ్చే మూడో బిల్లు రూ.2 లక్షల కోసం కార్యదర్శి, ఏఈ ఫొటో తీసి యాప్?లో నమోదు చేశారు. అయితే వారికి రూ.2 లక్షలు జమ కావాల్సి ఉండగా సాంకేతిక లోపంతో రూ.4 లక్షలు బ్యాంకు ఖాతాలో జమైనట్లు మొబైల్?కు సమాచారం వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై అకౌంట్?ను హెూల్డ్?లో పెట్టి మిగతా నగదు ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయించుకున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. బుగ్గగూడెం గ్రామానికి చెందిన ఓ లబ్ధిదారురాలు ముత్యంపల్లి గ్రామీణ బ్యాంకులో అకౌంట్? కలిగి ఉన్నారు. ఇదే ఖాతాను ఇందిరమ్మ యాప్?లో నమోదు చేసి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఆ లబ్ధిదారు మహిళా సంఘంలో అప్పు చెల్లించలేదని ఖాతాను హెూల్డ్?లో పెట్టారు. తీరా మీ ఖాతా సరిగాలేదని మొబైల్?కి సమాచారం వచ్చింది. దీంతో మళ్లీ బ్యాంకుకు వెళ్లి హెూల్డ్? నుంచి తీయించారు. కాసిపేట మండలం కోమటిచేనుకు చెందిన ఓ లబ్ధిదారుడు బేస్?మెంట్? వరకు పనులను నెల రోజుల కిందట పూర్తి చేశారు. పనుల ప్రారంభానికి ముందు మత్యంపల్లి గ్రామీణ బ్యాంకు ఖాతాను నమోదు చేశారు. ఆ అకౌంట్? ఈ కేవైసీ లేకపోవడంతో నగదు జమ కావడం లేదు. బ్యాంకు అధికారులను సంప్రదించగా వారు కేవైసీ కావడం లేదని, పోస్టాఫీసు ఖాతాకు ఈ కేవైసీ ఉందని చెప్పారు. కానీ ఆ ఖాతా నగదు పరిమితి తక్కువగా ఉందని చివరికి వేరే బ్యాంకులో ఖాతా తెరిచారు.


**యాప్‌లో ఇలా చేయాలి**

యూజర్ లాగిన్‌కు వెళ్లి పేరు, ఫోన్ నంబరు, గ్రామం తదితర పూర్తి వివరాలు నమోదు చేయాలి. ఇంటి నిర్మాణం ఏ దశలో ఉందో దాన్ని ఫొటో తీసి యాప్?లో వివరంగా అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత కోరిన వివరాలను పూర్తిచేస్తే ప్రక్రియ పూర్తి అవుతుంది. లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి సంబంధించి వాస్తవ చిత్రాలే అప్‌లోడ్ చేయాలి. లేదంటే క్షేత్రస్థాయి అధికారుల పరిశీలనలో విషయం బయటపడుతుందని గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

## కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష..

## ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం

**హైదరాబాద్:** సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని వివరించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు అందరూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.



# సంపాదకీయం

## అప్రతిష్ట పాలవుతున్న భారత్!

2047 నాటికి అభివృద్ధిలో భారత్‌ను ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచాలనే 'వికసిత్ భారత్' అంటూ నిత్యం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నాం. ఇప్పటికే ఆర్థికంగా నాలుగో స్థానానికి చేరుకున్నామని, త్వరలో మూడో స్థానంకు చేరుకోబోతున్నామని భావిస్తున్నాం. అయితే కుల వివక్ష, ముఖ్యంగా అణగారిన ప్రజలపట్ల ఈసడింపు, వేధింపులకు మాత్రం అంతులేకుండా పోతున్నది. ఎంతమందిని మొక్కుబడిగా ఉన్నత పదవులకు తీసుకొచ్చినా, రాజ్యాంగపరంగా ఎన్ని రక్షణలు కల్పిస్తున్నా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు సైతం ఎటువంటి వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తుందో హర్యానాలో సీనియర్ ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య స్పష్టం చేస్తున్నది. అటువంటి సీనియర్ అధికారి ఆత్మహత్య చేసుకుంటే, వెంటనే ఎందుకు చేసుకున్నానో వివరించిన 8- పేజీల నోట్ లభించినా దాని ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తగు చర్యలు చేపట్టేందుకు రోజుల తరబడి ప్రభుత్వం సంశయిస్తూ ఉందంటే మన వ్యవస్థలో వివక్ష ఎంత లోతుగా పాతుకు పోయిందో వెల్లడవుతున్నది. కేవలం పూరన్ కుమార్ భార్య అమ్నీత్ పి కుమార్ ఓ సీనియర్ ఐఎఎస్ అధికారిని కావడం, కీలక నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని సాహసంతో పట్టుబట్టడంతో కొంతవరకైనా ప్రభుత్వం కదిలి రావాల్సి వచ్చింది. ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో ఓ మెడికల్ కాలేజీలో ఓ వైద్య విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైతే 24 గంటల లోగా, ఆ రాష్ట్ర ఉన్నత పోలీసు అధికారులకన్నా ముందుగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మజుందార్ అక్కడకు చేరుకొని, దర్యాప్తుపై ఆరాతీసారు. కానీ, పూరన్ కుమార్ విషయంలో జాతీయ ఎస్‌టి కమిషన్ వారం రోజులలోగా ఓ నివేదిక పంపమని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలకు లేఖలు రాసి ఊరుకుంది. హక్కుల సంఘాలు అధికార పక్షాల ప్రచార విభాగాలుగా ఏ విధంగా దిగజారుతున్నాయో ఇటువంటి ఘటనలు వెల్లడి చేస్తున్నాయి. సూసైడ్ నోట్ చూస్తే గత ఐదేళ్లుగా కేవలం కులం కారణంగా ఏ విధంగా వేధింపులు ఎదుర్కొంటున్నారో, మానసిక వ్యథకు గురిచేసారో వెల్లడవుతుంది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గాని, వ్యవస్థలు గాని జోక్యం చేసుకొనే ప్రయత్నం చేయలేదంటే దేశంలో ఎటువంటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి అర్థం అవుతుంది. 'ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం చాలా తీవ్రమైన అంశం. దాదాపు 14-15 మంది పోలీసు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం చూస్తేనే కేసు తీవ్రత అర్థమవుతోంది' అంటూ పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ఆందోళన వ్యక్తం చేశారు. అయినా, ఎఫ్ఐఆర్ ను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు అత్యున్నత స్థాయిలో జరగడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. దళితులు, గిరిజనులకు రాజ్యాంగపరమైన ఉన్నత స్థానాలను కల్పిస్తున్నా, రాజ్యాంగం కల్పిస్తున్న అవకాశాల కారణంగా వారు ప్రభుత్వంలో ఉన్నత పదవులకు చేరుకుంటున్నప్పటికీ వివక్షకు గురవుతూనే ఉన్నారని అనేక ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. డా. బిఆర్ అంబేద్కర్ వంటి వారు అటువంటి వివక్ష, వేధింపులకు తిరగబడి పోరాటం చేసినా, అనేకమంది బలవుతూ వస్తున్నారు. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నుండి, బిజెపి జాతీయ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్ వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అటువంటి వేధింపులకు గురయ్యారు. ఉన్నత పదవులు / స్థానాలు లభించినా స్వతంత్రంగా వ్యవహరింపలేని పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. చివరకు వారిని కలిసేందుకు ఎవ్వరైనా వస్తే కీలకమైన ప్రభుత్వంలోని పెద్దల అనుమతి తప్పనిసరి అవుతుంది. రాజకీయంగా నాడు అత్యంత శక్తివంతమైన నేతగా పేరొందిన ఇందిరా గాంధీ స్వయంగా ఎంపిక చేసి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా ఆధిపత్యం వహిస్తున్న పెత్తందారీ వర్గం ఆయనకు అడుగడుగునా అడ్డుతగిలింది. ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఢిల్లీకి చేరవేసి అప్రతిష్ఠకు గురిచేసే విఫల ప్రయత్నం చేసింది. నాడు ఆయనను ఆ పదవి నుండి దించేవరకు విశ్రమించనని శపథం చేసి కాసు బ్రహ్మానందరెడ్డి విజయం పొందారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ పట్టుబట్టి జనరల్ సీటు అయిన కర్నూల్ నుండి లోక్‌సభ అభ్యర్థిగా నిలబెడితే కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రతిష్ఠగా తీసుకొని ఓడించారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా చేసినా నిలదొక్కుకోనీయలేదు. అయితే పాలన సామర్థ్యంలో తెలుగు రాష్ట్రాలను పాలించిన ఏ ముఖ్యమంత్రికీ సంజీవయ్య తీసిపోరని అందరికీ తెలిసిందే. అదే విధంగా బంగారు లక్ష్మణ్‌ను బిజెపి అధ్యక్షునిగా నాటి ప్రధాని వాజపేయి ఎంపిక చేస్తే మిగిలిన వారు తట్టుకోలేకపోయారు. ఓ కుట్రపూరితంగా ఆయనపై అవినీతి మరక చల్లి పదవి నుండి తొలగించారు. ఈ మొత్తం వ్యవహారంపై తెహల్కాకు ఓ ప్రముఖ బిజెపి నేత ఆర్థిక సహాయం చేయడం గమనార్హం. రికార్డు చేసిన టేపులో రక్షణ శాఖలో తనకు ఎవ్వరో తెలియదని, ఎటువంటి పనులు చేయలేనని లక్ష్మణ్ స్పష్టంగా చెప్పినట్లు వినిపిస్తుంది. ఇందులో కేసు ఏముందని ప్రశ్నించిన న్యాయమూర్తే ఆయనకు నాలుగేళ్లు శిక్ష విధించారు. అయితే, నాటి రక్షణ మంత్రి అధికార నివాసంలోనే రక్షణ ఒప్పందాల గురించి బేరాలు ఆడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న జయ జైట్లీ వంటి వారిని కనీసం అరెస్ట్ కూడా చేయకపోవడం గమనార్హం. జైలులో తగిన వైద్య సదుపాయం లేకపోవడంతో అనారోగ్యానికి గురైతే కనీసం ఆయనను గాని, ఆయన కుటుంబ సభ్యులను గాని పరామర్శించే ప్రయత్నం నాటి ప్రముఖ బిజెపి నాయకులు ఎవ్వరూ చేయలేదు. కేవలం నాటి పార్టీ అధ్యక్షుడు నితిన్ గడ్కరీ మారు పేరుతో జైలుకు వెళ్లి పరామర్శించారు. కానీ అనారోగ్యంతో ఆయన మృతి చెందగానే హైదరాబాద్‌కు వచ్చిన అగ్రనేతలు ఆయనను ఓ మహోన్నత దళిత నేత అంటూ పొగడ్తలు కురిపించారు. బిజెపి అధ్యక్షునిగా నితిన్ గడ్కరీ రెండోసారి కొనసాగితే తమ ఆటలు సాగవని భయంతో కొందరు ప్రముఖులు నాటి యుపిఎ ప్రభుత్వంతో చేతులు కలిపి, ఆదాయ పన్ను నోటీసులు ఆయన కంపెనీలకు ఇప్పిస్తే, వెంటనే ఓ ప్రముఖుడితో విచారణ జరిపించి ఆయనకు 'క్లీన్ చిట్' ఇప్పించారు. కానీ అటువంటి అండదండలు బంగారు లక్ష్మణ్‌కు ఎందుకు లభించలేదు? గిరిజనుల అభ్యున్నతి కోసం జీవితం మొత్తం ఎన్నో పోరాటాలు చేసి, ప్రత్యేక రాష్ట్రం సాధించిన శిబూ సొరేన్‌ను పివి నరసింహారావు ప్రభుత్వం కాపాడేందుకు రూ. 50 లక్షలు ఇస్తే, ఆ డబ్బు దాచుకోవాలని తెలియక అమాయకంగా బ్యాంకులో వేసుకొని జైలు శిక్ష అనుభవించారు. కానీ ఆరుగురు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులు అవినీతికి పాల్పడ్డారని నిర్దిష్టమైన సాక్ష్యాలతో మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి శాంతిభూషణ్ పిటిషన్ దాఖలు చేస్తే, ఆయన చనిపోయి చాలాకాలమైనా ఇప్పటి వరకూ దానిపై విచారించే ప్రయత్నం చేయడం లేదు. దళితులు, గిరిజనులు అనగానే వారంతా రిజర్వేషన్ల ద్వారా వచ్చారని, ప్రతిభ లేనివారని, అవినీతిపరులని హేళనగా మాట్లాడటం అలవాటుగా మారింది. అయితే, దేశంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు అగ్రవర్ణాల నాయకత్వంలో, ఆధిపత్యంలోనే కొనసాగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగంలలో సైతం వారే కీలక పదవులలో ఉంటున్నారు. అయితే ప్రపంచంలోని దారుణమైన అవినీతి ప్రభుత్వాలలో ఒకటిగా భారత్ ఎందుకు అపఖ్యాతి మూటగట్టుకుంటున్నది? అందుకు ఎవ్వరు బాధ్యులు? ఉన్నత విద్యాసంస్థల్లో సైతం ఇటువంటి వివక్ష దశాబ్దాలుగా కొనసాగుతున్నది. చివరకు మెస్‌లలో వారి పక్కన కూర్చొని భోజనం చేసేందుకు సైతం వెనకాడే ధోరణులను మనం చూడవచ్చు. అసలు కేంద్ర విద్యా సంస్థలలో, ప్రభుత్వ విభాగాలలో వారికోసం ఉద్దేశించిన సీట్లు, ఉద్యోగాలను ఉద్దేశపూర్వకంగా భర్తీ చేయకుండా వారి అవకాశాలను కుట్రపూరితంగా వమ్ముచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సిద్ధాంతాల గురించి ఘనంగా మాట్లాడే ఓ నాయకుడు వాజపేయి ప్రభుత్వ హయాంలో రాజస్థాన్‌కు చెందిన ఒక ఎస్‌సి నేతను రాజ్యసభకు పంపితే, ఆయనకు ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్‌ను ఆక్రమించుకొని, చివరకు పనివారుండే గదిలో ఉండేందుకు కూడా ఆ ఎంపికి అనుమతి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అప్పట్లో రవివార్ అనే ఆంగ్ల వారపత్రిక కవర్ పేజీ కథనంతో ప్రముఖంగా ప్రచురిస్తే బిజెపి సర్దుబాటు ప్రయత్నం చేసింది. ఆ విధంగా వేధించిన నేత ఆ తర్వాత రాజ్యసభకు కూడా వెళ్లారు. అసలు కులం, మతాలను గుర్తింపమని చెప్పుకొనే వామపక్షాలతో ఇప్పటివరకు ఈ వర్గాలకు చెందిన వారికి నాయకత్వ స్థాయికి అవకాశం ఇచ్చారా? చివరకు పిడబ్ల్యుజిలో సైతం కెజి సత్యమూర్తి వంటి వారు ఈ విషయమై చర్చలు లేవనెత్తారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. పలు సందర్భాలలో వాస్తవం కావచ్చు. అనేక మంది దొంగ కుల సర్టిఫికెట్‌లతో ఈ రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందుతూ, అత్యున్నత స్థానాలకు వెళ్లగలుగుతున్నారు కూడా.

# యంగ్ ఇండియా కలనెరవేరేనా?



ఉస్మానియా యూనివర్శిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 200 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు రూ. 40 వేల కోట్లతో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఢిల్లీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయిన సందర్భంలో కూడా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కడతాం 2.70 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది, కనుక నిధులు విడుదల చేయమని కోరారు. అరవింద్ కేజ్రీవాల్ మూడు సార్లు పాఠశాలలు మూలంగానే ఢిల్లీలో అధికారంలోకి వచ్చారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని పనిచేస్తానని అన్నారు. మంచిదే, యంగ్ ఇండియా పాఠశాలల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలగనడంలో తప్పులేదు! కలలు సాకారం కావడానికి ఉన్న పునాది ఏమిటి అనేదే అసలు ప్రశ్న? ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఆలోచన తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రట బుర్ర వెంకటేశం బుర్రలోనుంచి వచ్చిన సమగ్ర పాఠశాల విధానం. ఇప్పటికే జిల్లా కేంద్రాల వరకు విస్తరించిన కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో లక్షల రూపాయల్లో ఫీజులు వసూలుచేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు ప్రత్యామ్నాయ ఆలోచన ఆయనచేసి ఉండవచ్చును,తప్పులేదు! పదేపదే పాలకులు ఈ పాఠశాలల గురించి మాట్లడడం వలన ప్రభుత్వ ప్రాధాన్యత చెప్పకనే చెప్పినట్లైంది. 28 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం కోసం 2024 ఏప్రియల్‌లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వాటిస్థితి ఇప్పుడు ఏమిటి? ప్రభుత్వం చెబుతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలల అసలు స్వరూపం ఏమిటి? ఒక్కో పాఠశాలకు 25 ఎకరాల స్థలం, 2560 మంది విద్యార్థులు, 124 మంది ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు నిర్మించాలి. ఒక్కో పాఠశాల నిర్మాణం కోసం 200 కోట్ల రూపాయలు ఖర్చు చొప్పున 200 పాఠశాలల నిర్మాణం కోసం రూ. 40 వేల కోట్లు నిధులు సమీకరించాలి. 5 వేల ఎకరాల స్థలం సేకరణ చేయాలి. 24,800 మంది ఉపాధ్యాయులను కొత్తగా రిక్రూట్‌మెంట్ చేసుకోవాలి. వేలకోట్ల రూపాయలతో తరగతి గదులు నిర్మించాలి. ఆధునిక వసతి సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యమంత్రి కలమొత్తం సాకారం అయితే, రాష్ట్రంలో 5 లక్షలమంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలుతో నాణ్యమైన ఉచిత విద్య అందుతుంది. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 27 లక్షల 69 వేల మంది విద్యార్థుల్లో మిగతా 22 లక్షల విద్యార్థుల భవితవ్యం ఏమవుతుంది? ఇక ఈ ఐదు లక్షల మంది విద్యార్థులు ఎక్కడనుండి వస్తారు. ఇప్పుడున్న ప్రభుత్వ పాఠశాల లో నుండే కదా? అంటే ఉన్న బడుల నమోదును, ఉనికిని దెబ్బ తీసి, దివాలాతీయించడమే కదా! ఇక ఇప్పటికే రాష్ట్రంలో 30,022 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలకు సరాసరి ఎకరం స్థలం వేసుకున్నా 30 వేల ఎకరాల విలువైన భూములు, గత 20 ఏళ్ళుగా సర్వశిక్షా అభియాన్ నిర్మించిన 2 లక్షల కోట్ల విలువైన తరగతి గదులు, 2 లక్షల 7 వేల మంది బోధనా సిబ్బంది ఉన్నారు. ఏటా వేతనాలకు రూ. 18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రభుత్వ బడుల మనుగడ, భవిష్యత్తు, ఉనికి ఏమిటి? ఇప్పటికే ప్రభుత్వ బడులకు ఇన్నివేల ఎకరాలు ప్రభుత్వ స్థలాలు ఉండగా, మరో 5 వేల ఎకరాల పంట భూములు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల కోసం సేకరించడం అవసరమా? ఇప్పటికే ప్రభుత్వ బడుల్లో పిల్లలు లేనిచోట బోధనా సిబ్బంది ఉండడం, పిల్లలు ఉన్న చోట మౌలిక సౌకర్యాలు, బోధనా సిబ్బంది లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో అసమతౌల్య నిర్వాహణ అనేది ఎంతో బోధనాశక్తిని వృథా చేస్తున్నది. కాలక్రమంలో అనేక ప్రభుత్వబడులు మూతపడి ఉండడం, మరికొన్ని మూత దశకు చేరుకోవడం చూస్తున్నాము. ఇట్లాంటి స్థితిలో ఇప్పటికే ఏడాదిన్నర కాలంలో రెండు విద్యా కమిషన్‌లను ప్రభుత్వం నియమించింది. మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి అధ్యక్షతన నియమించిన తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్రం అంతా పర్యటించి, అనేకమంది విద్యారంగం ప్రముఖుల అభిప్రాయాలు సేకరించి ఒక నివేదిక ఇచ్చింది. ఉన్న ప్రభుత్వ బడుల స్థానంలో మండలానికి నాలుగు తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్, మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, బడులు లేని క్యాచ్‌మెంట్ ఏరియా నుండి ఉచిత రవాణా సౌకర్యం పాఠశాల వరకు కల్పించాలని, ఒక్కో మండలానికి రూ. 50 కోట్లు చొప్పున, ప్రతి ఏటా వంద మండలాలకు రూ. 5 వేల కోట్లు వెరసి ఆరు సంవత్సరాలలో 634 మండలాల్లో ప్రభుత్వ బడుల పూర్తి సంస్కరణకు రూ. 31,700 కోట్లు ఆర్థిక ప్రణాళిక కూడా ఇచ్చింది. కానీ, ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో ఒక్క పైసా విద్యా సంస్కరణ కోసం కేటాయించలేదు. సరికదా! ప్రభుత్వ పెద్దలు ప్రస్తుతం వీటి గురించి ఎక్కడా మాట్లాడడం లేదు? అంటే, కమిషన్ సిఫార్సులు చెత్తబుట్టకు పరిమితం చేసినట్లే గదా? గత పదేళ్ళలో కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు పట్టించుకోకుండా ఒక వెయ్యి రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల నమోదును దారుణంగా దెబ్బతీసింది. ఆయా రెసిడెన్సియల్ పాఠశాలలు దివాలా తీసిన ఇంజనీరింగ్ కళాశాలల్లో అద్దె భవనాల్లో కునారిల్లుతున్నాయి. ఇప్పటికీ వాటి ప్రణాళిక లోపం వలన ఆయా రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ కేసులు బయటపడడం, కొన్ని కూలిపోయిన సంఘటనలు వెలుగు చూశాయి. పదేళ్ళ తర్వాత కెసిఆర్ విద్యా ప్రణాళిక వల్ల విద్యా ప్రమాణాలు స్థాయి దేశంలో 31వ రాష్ట్రంగా తెలంగాణ స్థిరపడింది. పరోక్షంగా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ ఈ అనాలోచిత రెసిడెన్షియల్ వ్యవస్థ వలన మరింత దెబ్బతిని ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో కార్పొరేట్ సంస్థలు విచ్చలవిడిగా పాఠశాలలు ఏర్పాటు చేసి ఒకటో తరగతికే రూ. రెండు లక్షల ఫీజులు ఏ విద్యా హక్కు చట్టం ప్రకారం వసూలు చేస్తున్నారో? చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు పాఠశాల వ్యవస్థ ఫీజులు నియంత్రణ గురించి ఆలోచన చేయాలి. ఇప్పుడున్న అవసరాల స్థాయికి ప్రభుత్వ విద్యావ్యవస్థలో ప్రణాళిక రూపొందించాలి. అందుకు ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులు వాడుకోవడం, సద్వినియోగం దిశగా ఆలోచన చేయడం ప్రభుత్వం ముందు ఉన్న తక్షణ కర్తవ్యం.సిఎం రేవంత్‌రెడ్డి ప్రపంచస్థాయి నాణ్యమైన ఉచిత విద్య ప్రజలకు అందచేయాలనే ఆలోచనకు రావడం చాలా గొప్ప విషయం, ఆశయం, ఆలోచన, ఆయన కల అభినందనీయమే! కానీ, కలను సాకారం చేయడంలోనే పాలకుల నైపుణ్యం ఆధారపడి ఉంటుంది. ఇది ఒక్క రోజులోనో, ఏడాదిలోనో నెరవేరే లక్ష్యం కాదు! సుదీర్ఘ ప్రణాళిక, చిత్తశుద్ధితో కూడిన కృషి, పట్టుదల అవసరం. ప్రభుత్వ ఆలోచనలు ఆచరణీయమైన ప్రణాళిక దిశగా తెలంగాణ విద్యా వ్యవస్థ మంచి సంస్కరణ దిశగా కొనసాగాలని ఆశిద్దాం.

# చేతుల శుభ్రతతోనే వ్యాధుల నివారణ



"గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే" అనేది వ్యాధులను నివారించడానికి మరియు ప్రాణాలను కాపాడటానికి సులభమైన, సమర్థవంతమైన మరియు సరసమైన మార్గంగా సబ్బుతో చేతులను శుభ్రపరచడం కోసం అంకితం చేయబడిన వార్షిక గ్లోబల్ అడ్వకేసీ డే. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అక్టోబర్ 15... ప్రతి సంవత్సరం, సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతపై ప్రపంచంలో అవగాహన పెంచడానికి ఈ రోజు ఒక వేదికగా ఉపయోగ పడుతుంది. తినే ముందు చేతులు కడుక్కోమని చెప్తే చాలా మంది, తిన్నాక ఎలాగు కడుక్కుంటాం కదా అంటారు. మరికొంత మంది అయితే, 'నిత్యావసర కార్యక్రమాలు నిర్వహించి కూడా చేతులు కడుక్కోకుండా అలాగే వస్తారు 'అవసరమేముంది అంటారు. వారి చేతుల్తో మీకు షేక్ హాండ్ ఇచ్చి, ఆ తర్వాత మీరు అదే చేతుల్తో భోజనం చేస్తే ఒక్కసారి మీ పరిస్థితి ఊహించుకోండి. అందుకే చేతులు కడుక్కోవటం అనేది ఎంతో ముఖ్యమైనది, చేతులు కడుక్కోవడం ప్రాముఖ్యత గుర్తించి, దీనిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతీ ఏడాది అక్టోబర్ 15న 'ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం నిర్వహిస్తున్నారు. చేతులు కడుక్కోక పోవడం ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించడమే ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఆహారాన్ని సురక్షితంగా ఉంచడంలో, వ్యాధులను నివారించడంలో మరియు పిల్లలు బలంగా ఎదగడానికి హ్యాండ్ వాషింగ్ ఒక ముఖ్యమైన భాగం. ప్రతి సంవత్సరం, 200 మిలియన్లకు పైగా ప్రజలు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేను జరుపుకుంటారు. అరచేతులు శుభ్రంగానే కనిపించినా వాటి మీద కోటాను కోట్ల సూక్ష్మజీవులు ఉన్నాయని ఊహించ గలరా? నీళ్లతో చేతులు కడుక్కున్నా అవి పోవు. సబ్బుతో కానీ, హ్యాండ్‌వాష్ ద్రావకంతో కానీ దాదాపు 20 సెకన్లు కడుక్కుంటేనే చేతులు శుభ్రంగా ఉన్నట్టు. ప్రతి రోజూ భోజనం చేయడానికి ముందు, మల విసర్జనకు వెళ్లొచ్చిన తర్వాత ఇలా చేతుల్ని శుభ్రపరుచు కోవడం మనల్ని ఎన్నో అనారోగ్యాల బారి నుంచి రక్షిస్తుంది. చేతులు కడుక్కోకుండా ఉండడం వల్ల ఎన్ని రోగాలు దాడి చేసే అవకాశం ఉందో తెలుసా? రెండు వందలకు పైనే! ఆ రోగాల్ని కలిగించే సూక్ష్మజీవులు ఉండేది అరచేతుల్లోనే. ఏటా ప్రపంచ వ్యాప్తంగా 35 లక్షల మంది చిన్నారులు డయేరియా, నిమోనియా లాంటి రోగాల వల్ల మరణిస్తున్నారు. వీటిని నివారించడానికే ఈ కార్యక్రమం. ఓ అంతర్జాతీయ సర్వే ప్రకారం మన దేశంలో కేవలం 44 శాతం మంది మాత్రమే చేతుల శుభ్రత పాటిస్తున్నారని తేలింది. ఈ రోజు దేశదేశాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆస్ట్రేలియాలో చేతుల శుభ్రతపై రాసిన పాటని పిల్లలందరూ ఆలపిస్తారు. తజికిస్తాన్‌లో పిల్లలు బొమ్మలు, పోస్టర్‌లతో ప్రచారం చేస్తారు. మడగాస్కర్‌లో సుమారు 35 లక్షల మంది బాలలు కలిసి ఒకేసారి సబ్బుతో చేతులు కడుక్కుంటారు. ఈ కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు కూడా పాల్గొంటారు. దక్షిణాఫ్రికాలో సుమారు 90 లక్షల మంది ఎసెమ్మెస్‌లను బట్వాడా చేస్తారు. ప్రపంచ బ్యాంకు, యునిసెఫ్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్ ఫర్ హ్యాండ్ వాషింగ్' సంస్థ తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని 2008లో ప్రారంభించింది. అప్పుడు మన దేశం తరుపున క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్‌లు వేలాది మంది పిల్లల మధ్య సబ్బుతో చేతులు కడుక్కుని ప్రచారం చేశారు. సబ్బుతో చేతితో కడగడం వల్ల అతిసారం మరియు తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించడానికి తక్కువ ఖర్చుతో కూడుకున్న మార్గం. న్యుమోనియా ఒక ప్రధాన మృత్యు ఒడి (తీవ్రమైన శ్వాసకోశ సంక్రమణ), ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో మరణాలకు మొదటి కారణం. సంవత్సరానికి 1.8 మిలియన్ల మంది పిల్లలు మరణిస్తున్నారు. విరేచనాలు మరియు న్యుమోనియా కలిసి సంవత్సరానికి దాదాపు 3.5 మిలియన్ల పిల్లల మరణాలకు కారణమవు తున్నాయి. సబ్బుతో చేతితో కడుక్కోవడం వల్ల అతిసారం కేసులు 30% మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 21% తగ్గుతాయని అంచనా. కోవిడ్-19 మహమ్మారి సూక్ష్మ క్రిముల వ్యాప్తిని ఆపడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి అత్యంత ప్రభావ వంతమైన మార్గాలలో ఒకటి కూడా సబ్బు, నీటితో చేతులు కడుక్కోవడం. చేతులు శుభ్రంగా ఉంచడం వల్ల డయేరియా అనారోగ్యాలలో మరియు జలుబు లేదా ఫ్లూ వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించ వచ్చు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ఇంట్లో, సమాజంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా సబ్బు మరియు నీటితో చేతితో కడగడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అనారోగ్యం బారిన పడకుండా మరియు ఇతరులకు సూక్ష్మ క్రిములను వ్యాప్తి చేయకుండా ఉండటానికి మనం తీసుకోగల ఉత్తమ చర్యలలో సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవడం. 2008 లో గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ పార్ట్‌నర్‌షిప్ చేత "అందరికీ హ్యాండ్ హైజీన్" నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు మరియు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో సబ్బు మరియు నీటిని అందుబాటులోకి తీసుకు రావడంపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రమైన నీరు మరియు సబ్బు వాడకం మంచి అలవాటు. సబ్బు మరియు శుభ్రమైన నీటితో చేతులు కడుక్కోనప్పుడు ప్రజలను అనారోగ్యానికి గురిచేసే అనేక సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందుతాయి. అందుకే హ్యాండ్ వాషింగ్ చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత, ఆహారాన్ని తయారు చేసేటప్పుడు, తినడానికి ముందు, మరియు దగ్గు, తుమ్ము లేదా మీ ముక్కును చీదడం వంటి ముఖ్య సమయాల్లో చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు వాటిని క్రమం తప్పకుండా కడగాలని, తినడానికి ముందు మరియు తరువాత, వాష్ రూమ్ ఉపయోగించిన తర్వాత లేదా ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు చేతి పరిశుభ్రత పాటించాలి అనేది కొత్త భావన కానప్పటికీ... ప్రస్తుత ఆరోగ్య సంక్షోభం కారణంగా ఇది మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి సబ్బు మరియు నీటితో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం ద్వారా అనేక ఇతర సంక్రమణ వ్యాధులు సోకకుండా నివారించాలి. కమ్యూనిటీలలో హ్యాండ్ వాషింగ్ సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవడం సరళమైనది మరియు చవకైనది మాత్రమే కాదు, అనారోగ్యానికి గురయ్యే చిన్న పిల్లల సంఖ్యను కూడా గణనీయంగా తగ్గిస్తుంది . హ్యాండ్ వాషింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటానికి సహాయ పడుతుంది. ఈ సంవత్సరం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ రోజున, ఐక్యరాజ్య సమితికి ఫిన్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్ యొక్క శాశ్వత మిషన్లు, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ పార్ట్‌నర్‌షిప్, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు యునిసెఫ్, ఒక ఉన్నత-స్థాయి వర్చువల్ ఈవెంట్‌ను సమావేశ పరుస్తున్నాయి. 2020 ప్రచారంలో భాగంగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు భాగస్వాములు గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే ఈ సంవత్సరం థీమ్ "అందరికీ హ్యాండ్ హైజీన్". న్యుమోనియా, ఒక ప్రధాన వ్యాధిగా (తీవ్రమైన శ్వాసకోశ సంక్రమణ), ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో మరణాలకు మొదటి కారణం, సంవత్సరానికి 1.8 మిలియన్ల మంది పిల్లలు మరణిస్తున్నారు. విరేచనాలు మరియు న్యుమోనియా కలిసి సంవత్సరానికి దాదాపు 3.5 మిలియన్ల పిల్లల మరణాలకు కారణ మవుతున్నాయి. సబ్బుతో చేతితో కడుక్కోవడం వల్ల అతిసారం కేసులు 30% మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 21% తగ్గుతాయని అంచనా. సమాజంలో అందరూ ప్రస్తుతం మరియు భవిష్యత్తు కోసం సార్వత్రిక చేతి పరిశుభ్రతను సాధించాలి. చేతి పరిశుభ్రతకు ప్రపంచ ప్రాధాన్యత నివ్వాలి. ఆరోగ్య సంరక్షణ కార్మికులతో (పారిశుధ్య కార్మికులతో) శుభ్రమైన సంరక్షణ మరియు అంటువ్యాధుల నివారణలో పాల్గొనాలి. అన్ని సమాజాలలో సబ్బుతో చేతితో కడగడం యొక్క సాధారణ సంస్కృతిని ప్రోత్స హించాలి మరియు మద్దతు ఇవ్వాలి.

# పెండింగ్ బోనస్ రూ.32 కోట్లను వెంటనే చెల్లించాలి

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**కొల్చారం,అక్టోబర్14(సూర్యరేఖ)** మెదక్ జిల్లాకు గత సీజన్ కి సంబంధించి సన్నవడ్ల బోనస్ రూ.32 కోట్లను,అలాగే నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి రూ.8కోట్ల బోనస్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కొల్చారం మండలంలోని కొంగోడు,నాయిని జలాల్ పూర్,అంసాన్ పల్లి,కొల్చారం,సీతారాం తాండా, అప్పాజీ పల్లి,పోతాంశెట్టి పల్లి తండాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునితారెడ్డి హాజరై ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇప్పటికే గతనెల కురిసిన అకాల వర్షాల అతివృష్టి కారణంగా చేతి కొచ్చిన పంటలన్నీ నీట మునిగి రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని,రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ట్రాన్స్పోర్టు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల ధాన్యంవద్ద పెండింగ్ లేకుండా లోడింగ్ అన్ లోడింగ్ త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు,కేంద్రం వద్ద సంచులు,సుతిల్లు,మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.గత సీజన్ లో రైతులకు ఎరువులు దొరకక రాత్రింబవళ్ళు కేంద్రాల చుట్టూ తిరిగినా ప్రభుత్వం సరిపడ ఎరువులు అందించలేదన్నారు, ఇటీవల కురిసిన అకాల వర్షాలవల్ల సింగూరు డ్యాం లోనుండి నీళ్లను వదలడం వల్ల చాలా గ్రామాల్లో రైతులు తమ చేతికి వచ్చినటువంటి పంటలన్నీ నీట మునిగిపోవడం జరిగిందన్నారు.ఇందుకు గాను పంట నష్టాన్ని అంచనా వేయడానికి,కేంద్రం నుండి ప్రత్యేక బృందం జిల్లాకు రావడం జరిగిందన్నారు.ఎక్కడ నాయకులు వారిని మెదక్ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నామ మాత్రంగా తిప్పి ..ఇక్కడ నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం,చిలప్ చేడ్,హత్నూర,మండలాలలో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించకపోవడం బాధాకరమని గుర్తుకు చేశారు. కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సంతోష్ మేఘమాల,మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త,నరేందర్ రెడ్డి, సంతోష్ రావు,అరిగే రమేష్,రవితేజ రెడ్డి,ముత్యం ప్రవీణ్ కుమార్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైబు సుభాన్ల పీర్లకు గంధం ఎక్కించి అన్నదానం చేసిన మైనార్టీ పెద్దలు యువకులు





**అందోల్,అక్టోబర్15(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కేంద్రంలోని మైబు సుభాని పీర్ల దర్గా వరకు రాత్రి ఒంటెలపై భాజ భజంత్రీలతో భక్తిశ్రద్ధలతో గంధం ఎక్కించి జరిగింది. ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో కులమతాల కతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి గంధాన్ని సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఒక్కరు హాజరై మైబుసుభానులపీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన ఎస్సై చైతన్య కిరణ్ కి మైనారిటీ నాయకులు మక్షుద్,పసి ఘనంగా సన్మానించారు.అలాగే మైనార్టీ నాయకులు వచ్చిన ప్రతి ఒక్కరికి శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు.రాయకోడు మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు బాలాజీ నర్సింహులు,వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి,మాజీ కోప్షన్ మెంబర్ మహారాజు అబేద్,రాయకోడ మండల యూత్ ఉపాధ్యక్షులు ఏ.ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ మహంకాళి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, రాజుగౌడ్,రాయికోడ్ మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు ముదిరాజు నడిమి దొడ్డి రాజు,మాజీ ఎంపీటీసీ పండరి,మాజీ సర్పంచ్ నాగార్జున, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బోయిని శేఖర్ ముదిరాజ్, రాయికోడ్ ఎల్లయ్య,జూనియర్ అసిస్టెంట్ శ్యాం ఎంపీడీఓ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ జంగి విట్టల్ రెడ్డి సలీం మందపురం అనిల్ సయ్యద్ రుక్మిణి కాలేజ్ ప్రిన్సిపాల్ పాండు కురుమ ఒగ్గ శీను,దానిశెట్టి పాండు,మార్కెట్ కమిటీ మెంబర్ విట్టల్,యువనాయకులు సింగితం రాజు కుర్మా,ఆరిఫ్,మాజీ సర్పంచ్ హనుమంత్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీలకతీతంగా హాజరై మైబు సుభానుల పేర్లకు మొక్కులు చెల్లించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఎండగడతాం

**బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్..**



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దె నెక్కిందని బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని భాకీ కార్డుల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22నెలల పాలనలో 6గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. రైతులకు రైతు భరోసా వృద్ధాప్య పింఛన్,కళ్యాణ లక్ష్మీ తులం బంగారం మహిళలకు స్కూటీ రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి చెయ్యకపోవడం మోసపూరిత హామీలతో ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికలలో సరైన గుణపాఠం చెప్తారన్నారు. గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి అపూర్వ స్పందన లభిస్తుందని,రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తిప్పనగుల్ల మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి రవీందర్ యాదగిరి నాయకులు గోపరి ఎల్లం, రాజ్యం రవి లింగం చంద్రం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన విభూతి జ్యోతి(40)గత రెండు రోజుల క్రితం మనస్థాపంతో ఉరివేసుకొని చనిపోవడం జరిగింది.నిరుపేద కుటుంబమైన వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,ఆయన సన్నిహితుల ద్వారా మృతు రాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్ సామలమహేష్, పెద్ద పైడిరాజిరెడ్డి,స్వామి తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కలుచ్చుగారి రాజిరెడ్డి..



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)**మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బత్తులరేణుక ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కలచ్చుగారి రాజిరెడ్డి,మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మంగలి లక్ష్మణ్,బాస రాములు గజం రాజు రవీందర్ రెడ్డి డీలర్ రాజు మేకలరాజు,ఉషన్న శంకర్ బత్తుల రాజు భూరాని లక్ష్మీ నర్స్ కుంచలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ ఎంపీహెస్ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత తీర్చండి..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్15(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అభ్యర్థన మేరకు చిల్కానగర్ డివిజన్ లోని ఎంపీహెస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల మంచి స్ట్రెంత్ ఉన్నదని దానికి అనుగుణంగా సరిపడా టీచర్లు లేరని 2024-25 ఎస్ఎస్ సి ఫలితాల్లో 82శాతం ఉత్తీర్ణత సాధించారని తెలుగు ఇంగ్లీష్ మీడియం కలిపి 44 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు అలేఖ్య 540,సౌమ్య 493,ప్రవీణ్ 485,సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని పాఠశాలలో విద్యార్థుల ప్రాతిపదికన టీచర్లని అందించగలిగితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిఇఓ విజయలక్ష్మికి విన్నవించి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే డీఈవోకి ఇంగ్లీష్, ఫిజిక్స్,మరియు బయోసైన్స్ కి ఉపాధ్యాయుల కొరత ఉన్నదని వెంటనే భర్తీ చేసే ఏర్పాటు చేయమని కోరారు.సానుకూలంగా స్పందించిన డీఈవో విజయలక్ష్మి వెంటనే ఉపాధ్యాయుల భర్తీ చేసే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆటో బైక్ డీ ఇద్దరికీ తీవ్ర గాయాలు..



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** ఆటో బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో చోటుచేసుకుంది.ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట నుండి నిజాంపేటకు వస్తున్న ఆటో డ్రైవర్ వెనుక నుండి బైకు ఢీ కొనడంతో బైక్ పై ఉన్న ఫారెస్ట్ అధికారి మహేష్ గౌడ్,ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ గౌడ్,లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని స్థానికులు108 అంబులెన్స్ ద్వారా సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సామూహిక సీమంతాలు,అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,అక్టోబర్15(సూర్యరేఖ)** మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడతాయి,తద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మించుకోవచ్చని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ విజయపురి కాలనీ,రామంతాపూర్ వార్డ్ ఆఫీస్ లో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు,అన్నప్రాసన అక్షరాభ్యా సం రజిత పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు. అంగన్వాడీ వ్యవస్థ ద్వారా శారీరకంగా మానసికంగా బలహీనంగా ఉన్న పిల్లలను గర్భిణీలను బాలింతలను శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచి తద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పరచి బలమైన భారతదేశం రూపొందించబడాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ వాజపేయి నిర్దేశించారని వెల్లడించారు. తల్లి ఆరోగ్యంగా ఉండటం లేదు అనే ఉద్దేశ్యంతో వెయ్యి రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా బిడ్డకు రెండేళ్ళ వయసు వరకూ సంరక్షించే విధంగా కార్యక్రమం రూపొందించబడింది. పూర్వీకులు చెప్పిన విధానాలు వదిలిపెట్టి విదేటశీ సంస్కృతికి అలవాటు పడి జంక్ పుడ్స్ తినడం వలన కూడా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.గర్భిణీ స్త్రీల ఆలనా పాలనా పోషక ఆహారం అందించే భాధ్యతను పురుషులు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు, మహిళలకు ప్రధాన సమస్యగా ఉన్న రక్తహీనతను పోగొట్టుకోడానికి ప్రకృతి అందించిన అనేక పోషక ఆహార పదార్ధాలను తీసుకోవాలి తప్పించి మందులపై ఆధారపడటం శ్రేయస్కరం కాదు. శారీరక బలంతో బాటు మానసిక బలం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తుందని అన్నారు. అంగన్వాడీలు మూస విధానంలో కాకుండా గర్భిణీలకు,బాలింతలకు అవగాహన పెంచవలసి ఉంది.వారు తీసుకోవలసిన ఆహారం గురించి ప్రభుత్వం ఇచ్చిన మెనూ గురించి అవగాహన కల్పించాల్సిన భాధ్యత అంగన్వాడీలదేనని సూచించారు. సీమంతం కార్యక్రమం ద్వారా గర్భిణీలలో ఆనందం,ఉత్సాహం నింపాలి,తద్వారా వారు ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ఆలోచన చేయడం జరిగిందన్నారు.బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే బిడ్డకు పాలు ఇవ్వడం ఉత్తమ మార్గం అని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రామంతాపూర్ వార్డ్ ఆఫీస్ లో సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ విజయపురి కాలనీలో స్టేట్ కోర్డినేటర్ మెర్విన్ సోహాని,అల్వాల్ సీడీపీఓ స్వాతి,సూపర్ వైజర్ వేంకటరమణ ఉప్పల్ పీహెచ్ సి మెడికల్ సూపర్ వైజర్ ప్రమీల రమాదేవి రాజేశ్వరి తల్లులు గర్భిణిలు ఉప్పల్ సెక్టార్ అంగన్వాడీ టీచర్లు,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విజయ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,అక్టోబర్15(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరామణపురంలలో విస్తృతంగా పర్యటించారు.ఈ కాలనీలో రూ.98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డి.ఈ.వెన్నెల గౌడ్,ఏఈ రాజ్ కుమార్ హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీమ్ రజినీకాంత్ రెడ్డి ,మేనేజర్ శ్రీవాణి డి.ఈ.చందన లతో కలిసి పరిశీలించారు. రామంతాపూర్ శ్రీరమణపురం చర్చి కాలనీలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు సీసీ రోడ్లు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామణపురంకాలనీ అధ్యక్షులు రాములు పి.రాఘవేందర్ లుకాస్ సుధాకర్ జానీ బాల బాబురావు,సల్లా ప్రభాకర్ రెడ్డి రత్నారెడ్డి పూస శ్రీనివాస్ లుధురెడ్డి భాస్కర్ సంతోష్ పాండు సురేష్,ఆనంద్,కృష్ణ,రాజు సాయిబాబా టి.నవీన్ కుమార్ జానీ జార్జ్ రాయన్న,బాలస్వామి జార్జ్ యాదయ్య కృష్ణ స్వామి వెంకటరెడ్డి లింగస్వామి హరిప్రసాద్ రామకృష్ణ జయపాల్ రెడ్డి వినోద్ ఆరోగ్యమ్మ ఇన్నాశమ్మ మేరీ రోజు మేరీ లక్ష్మి మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఛట్ పూజాకు కల్వకుంట్ల కవితకు ఆహ్వానం

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్15(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని లంగర్ హౌస్ ప్రాంతంలో గల తపోవనంపార్క్ లో ఛట్ పూజా సమితి ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీలలో ఛట్ పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని సమితి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ తెలిపారు.ఛట్ పూజా సమితి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,జాగృతి పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ కావూరి వెంకటేష్,గంగాధర్,ల బృందం ఛట్ పూజకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కారించి ఆహ్వాన పత్రిక అందజేశారు.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... కార్యక్రమం సమితి ఉపాధ్యక్షుడు అశోక్ సింగ్,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ అగర్వాల్,జాయింట్ సెక్రటరీ పంచమ ప్రజాపతి,కోశాధికారి సురేష్ కార్యనిర్వాహక సభ్యుల సహాయ సహకారాలతో ఛట్ పూజ ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కల్వకుంట్ల కవితను ఆహ్వానించిన వారిలో సమితి



కార్యనిర్వాహక సభ్యులు సునీల్ సింగ్,రాహుల్ సోని సురేష్ ప్రసాద్,రాజేందర్ సింగ్,రాజీవ్ రాజన్ కుమార్ శుక్లా,అదితి కుమారి దీపక్ విశ్వకర్మ శైలేష్ కుమార్,గోవింద్ ఠాకూర్ ఇంద్రజీత్ ప్రజాపతి,సురేష్ కుమార్,రాజ్ కుమార్ దీపక్ కుమార్,మనీష్ కుమార్ శర్మ,ఆనంద్ సింగ్,రాజేష్ శని,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి డా.ఏపిజె.అబ్దుల్ కలాంకు ఘన నివాళులు..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్15(సూర్యరేఖ)** నాంపల్లి ప్రాంతంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డా.ఏపిజె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద గౌడ్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఘనతే,బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభుపూజారిలు పాల్గొని డా.ఏపిజె.అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించి ఆయన చరిత్రను మననం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర,నగర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఛఖీఖీఒఛఖీ+స ఛీౌగౌళ్లీఖీక్ష్ణ్ణ్ఖ్యుధ్భిటఖీ+..

**మందముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్15(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండి.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కి తెలియజేయడంతో..అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి పథకం కింద ఎల్ఓసి ద్వారా గతంలో రూ.5 ఐదు లక్షలు బుధవారం రూ.3లక్షలు మంజూరు చేయించి ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరంగా మారిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల జీవితాలకు అండగా నిలుస్తుందన్నారు. ఎల్ వోసి మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి సహకరించిన అనిల్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్,తాంద్ర శ్రీకాంత్ రెడ్డి,పిఎస్ ఎన్.చౌదరి పాల్గొన్నారు.

## అధిక శబ్దం వచ్చే విధంగా సైలెన్సర్ ఉపయోగించి, విన్యాసాలు చేస్తు రాష్ డ్రైవింగ్ చేస్తున్న బైక్ సీజ్..

**ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**ఆరుబయట (ఓపెన్ డ్రింకింగ్)మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు..**



**నారాయణపేట,అక్టోబర్15 (సూర్యలేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో టౌన్ లో మోనప్ప గుట్ట ఏరియాలో పబ్లిక్ ప్రదేశాల్లో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా టౌన్ లో,బైక్,లను రాష్గా నడుపుతూ




శబ్ద కాలుష్యాన్ని కలిగించేలా సైలెన్సర్ లేకుండా,లేదా ప్రత్యేక సైలెన్సర్ మార్పు చేసి,శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసి,కేసు నమోదు చేసి కోర్టులో సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు. ఓపెన్ డ్రింకింగ్ పై సున్నా సహన విధానానికి అనుగుణంగా కేసుల నమోదు. శబ్ద/ సైలెన్సర్ కాలుష్యంపై తగిన నేర రహిత చర్యలు,వాహనం స్వాధీనం చేయటం.రహదారి భద్రత, పౌరుల ఆరోగ్యం శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

# రామంతపూర్ గాంధీనగర్ మల్టీ ఫంక్షన్ హాల్ లో డ్రైనేజీ సమస్య





**వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరిన పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,అక్టోబర్15 (సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్‌లోని గాంధీనగర్ మల్టీ ఫంక్షన్ హాల్లో డ్రైనేజీ సమస్యతో ఇక్కడి కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఫంక్షన్ హాల్‌ను నిర్మించి దానికి సరైన అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేయలేదు.దీంతో డ్రైనేజీ సమస్యతో గాంధీనగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులతో చర్చించిన పరమేశ్వర్‌రెడ్డి గాంధీనగర్‌లో డ్రైనేజీ సమస్యను రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్,స్థానికులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. బుధవారం పరమేశ్వర్‌రెడ్డి గాంధీనగర్‌కు వెళ్లి డ్రైనేజీ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను పరమేశ్వర్‌రెడ్డికి వివరించారు. వెంటనే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం రజినీకాంత్ రెడ్డి,ఇతర అధికారులను పరమేశ్వర్ రెడ్డి కోరారు. సకాలంలోనే సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నట్టుగా అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీక్ గాంధీనగర్ అధ్యక్షులు మొగిలి లింగం పబ్బు గంగాధర్ రమేష్ బిక్షపతి సిద్ధిరాములు అశోక్ గట్టయ్య శంకరాచారి నరసింహ జాంగిర్ నరేష్ సయెద్ మొహమ్మద్ నయీమ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ సందీప్ భాస్కర్ బుల్లెట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి..

**కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్..**




**కొల్చారం,అక్టోబర్15(సూర్యరేఖ)**సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని పైతర గ్రామంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ముఖ్యంగా ఫోన్లలో తమ పిల్లలు వివిధ కేసులలో అరెస్టు అయినట్లు వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎవరైనా బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఓటిపి చెప్పాలని అడిగిన ఓటిపి చెప్పొద్దని సూచించారు.ఇండ్లలోని చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మహేష్,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు..



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం టీయూడబ్ల్యూజే ఐజేయు మండల శాఖ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా చేపట్టారు.వెంకటేష్ గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులతో మంచి పదవులను అవరోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూజేఐజేయు మండల అధ్యక్షులు అజ్గర్,ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ గౌడ్,కోశాధికారి బండారి సిద్ధ రాములు వినోద్ నాయక్,రంజిత్ గౌడ్లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


## భారతీయ యువతకు ప్రేరణ బండి లక్ష్మణ్ మేనేజింగ్ డైరెక్టర్ ఝూటాయి కాస్మెటిక్స్ తో కొత్త అవకాశాలు..



**బెల్లంపల్లి,అక్టోబర్15(సూర్యరేఖ)** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ చాన్సలర్‌ను వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్లు కలిసి మాట్లాడారు.ఈ సందర్భంలో రెండు వేలమంది విద్యార్థులకు సామాజిక వ్యాపారావకాశాల ప్రోగ్రాం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రధాన సహకారిగా ఝూటాయి కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకొచ్చింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బండి లక్ష్మణ్ ఈ ప్రోగ్రాం కోసం ముందడుగు వేసి యువతకు వ్యాపార మార్గాలు చూపేందుకు కృషి చేశాడు.భారతీయ చర్మానికి అనువుగా సహజ పదార్థాలతో తయారు చేసిన ఝూటాయి ఉత్పత్తులు ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా అందాన్ని కాపాడుతాయి. ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయి.బండి లక్ష్మణ్ కృషి వల్ల విద్యార్థులకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. సమాజ అభివృద్ధికి యువతను ప్రోత్సహించే దిశగా ఆయన చేసిన ప్రయత్నం ఆదర్శంగా నిలుస్తోంది.సహజ సౌందర్యానికి ప్రతీకగా, భారతీయుల విశ్వాసంగా ఝూటాయి కాస్మెటిక్స్ నిలుస్తోంది.

## మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులకు..

**276 దరఖాస్తులు...ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి**



**మెదక్,అక్టోబర్15 (సూర్యరేఖ)**మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం దుకాణాలకు బుధవారం వరకు (276) దరఖాస్తులు అందాయన్నారు. దరఖాస్తులు ఈనెల18 సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుంది. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి,జి.శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి





**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్ణీత షెడ్యూలు ప్రకారం పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు.జిల్లా కేంద్రంలోని బాహర్ పేటలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు.పశువులకు వేసే టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...కేంద్రం ప్రభుత్వం ఇటీ వలే ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిందని ఆ పథకం కింద రాష్ట్రంలోని నాలుగు జిల్లాలు జనగామా,నాగర్ కర్నూల్, గద్వాలతో పాటు నారాయణపేట జిల్లాను ఎంపిక చేసిందని గుర్తుచేశారు.అయితే ఆపథకంలో వ్యవసాయ అనుబంధశాఖలతో పాటు పశుసంవర్ధక, డైరీ,ఫిషరీస్,11అనుబంధ శాఖలలోని పారా మీటర్స్ ల అభివృద్ధి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే పశువులకు గాలికుంటు వ్యాధిని వారణ టీకాల శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దాదాపు లక్ష టీకాల డోసులు అందుబాటులో ఉన్నాయని జిల్లాలోని అన్ని గ్రామా ల్లో పశువులకు టీకాలు వేయించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పశు వైద్యాధికారి అనిరుద్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# చోరికి యత్నించిన దొంగలను పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది




**మందమర్రి,అక్టోబర్15(సూర్యరేఖ)**ఏరియాలోని కే.కే ఓసి స్టోర్ ప్రాంగణంలో దొంగతనానికి యత్నించిన ఇద్దరు వ్యక్తులను సింగరేణి ఎం.టి.ఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో కే.కే ఓసి స్టోర్ లో ముగ్గురు వ్యక్తులు చొరబడి దొంగతనం చేసేందుకు ప్రయత్నించారు.అక్కడే విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఎం.టి.ఎఫ్ సెక్యూరిటీ గార్డ్ పి.సదానందం వారిని గమనించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలుపగా అప్రమత్తమైన ఏంటీఎఫ్ టీం హుటా హుటిన ఘటన స్థలానికి చేసుకుని స్టోర్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో వెతకగా యార్డ్ లోపల దొంగతనానికి వచ్చిన ముగ్గురిలో ఒకరు పారిపోగా ఇద్దరు దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకన్నారు. తదనంతరం దొంగలను ఎస్ పిసి కంట్రోల్ రూమ్ కు తరలించారు.దొంగతనానికి వచ్చి దొరికిన ఇద్దరిని బుధవారం మందమర్రి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పట్టుబడిన వ్యక్తులకు ఇంతకుముందు జరిగిన దొంగతనాల లో ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్ పిసి సిబ్బందిని ఎం.టి.ఎఫ్ సిబ్బందిని ఏరి యా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అభినందించారు.

## నేడు శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి చెంతకు ప్రధాని మోదీ

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్15(సూర్యరేఖ)**భారత ప్రధాని నరేంద్ర మోదీ తన పర్యటనలో భాగంగా నేడు అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారని,కార్యక్రమంలో భాగంగా శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దేశించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని బిజెపి జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ తన పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ లో రూ. 13,400 కోట్ల విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఇందులో విద్యుత్,రైల్వేలు పెట్రోలియం రక్షణ పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ప్రారంభోత్స వాలు చేయనున్నారని వెంకటేష్ యాదవ్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు మేలు..

**ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి**



**కొల్చారం,అక్టోబర్15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన మర్రి కమలమ్మకి మంజూరైన రూ. 1లక్ష చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి బుధవారం హైదరాబాద్ లోని ఆమె నివాసంలో లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు.ఆమె వెంట బీఆర్ఎస్ శ్రేణులు మర్రి మహేందర్ రెడ్డి,మర్రి మల్లారెడ్డి బొబ్బల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి సంవత్సరం జైలు శిక్ష,ఐదు లక్షల జరిమానా

**వివరాలు తెలిపిన బెల్లంపల్లి ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు**



**బెల్లంపల్లి,అక్టోబర్15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన రత్నం రాజం ఇచ్చిన ఫిర్యాదు మేరకు,నిందితుడు బోగే మోహన్ (గ్రౌండ్ బస్తీ,బెల్లంపల్లి) 2019లో ఇచ్చిన రూ. 3.5 లక్షల చెక్ బౌన్స్ కావడంతో,జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు నమోదైంది.విచారణ అనంతరం నేరం రుజువై, మేజిస్ట్రేట్ జె.ముకేశ్ నిందితుడు బోగే మోహన్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష రూ. 5 లక్షల జరిమానా విధించారు.



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు..

48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము జమ..

8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం..

ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి..

ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు..




**నారాయణపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయనివిధంగ రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికారయంత్రాంగం సిద్ధంకావాలని రాష్ట్ర పౌర సరఫరాలు నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణరాష్ట్రంలో జరుగుతుందని అన్నారు.రాబోయే వానాకాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని,దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాలు,సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు.జిల్లాలో వరి కోతలు ప్రణాళికా బద్ధంగా జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరటార్పాలిన్ కవర్లు గన్నిబ్యాగులు వెయింగ్ తేమ యంత్రాలు,ప్యాడీ క్లీనర్లు,ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని,కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేర శిక్షణ అందించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు 48 నుంచి 72 గంటలలోగా రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని,గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వ్యవసాయశాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరికోతల కంటే ముందుగానే ప్రారంభించాలని వెల్లడించారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాలో గన్ని బ్యాగులు,ధాన్యం రవాణా ఏర్పాట్లు,ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రాసౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని చెప్పారు.కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే సమాచారాన్ని ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని మంత్రి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ధాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని సూచించారు.2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని,కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేశామని,8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్నరకం,40 లక్షల దొడ్డు రకం)ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టు కున్నామని వివరించారు.ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు.సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని,ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లుపె ట్టాలని, సన్న రకం,దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,డీఆర్డీఓ మొగులప్ప జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి బాల్ రాజ్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సైదులు జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ ఆర్డీవో మేఘాగాంధీ మెప్మా మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చేయుత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్లపై అవగాహన కల్గి ఉండాలి






కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,అక్టోబర్15(సూర్యరేఖ)**చేయూత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు ఎంసీఎస్లు పంచాయతీ కార్యదర్శులు,బిల్ కలెక్టర్లు,పోస్టల్ అధికారులు,సెక్షన్ అసిస్టెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... చేయూత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్లు వృద్ధాప్య వితంతు వ్యాధిగ్రస్తుల సామాజిక ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇచ్చే పింఛన్లపై గ్రామ మండల జిల్లాస్థాయిలో ఉన్న అధికారులందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు.వివిధ పింఛన్ల గల అర్హతలు ఏమిటి, పింఛన్లకు గల నిబంధనలు ఏమిటి అనేది కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అనేకమంది వివిధ రకాల పింఛన్ల కోసం కలెక్టర్ కార్యాలయం రావడం తరచూ మేము చూస్తున్నామని,వారిని గ్రామాలు,మండల స్థాయిల్లో అవగాహన కల్పించి,అర్హత గల వారిని అందరికి పింఛను వచ్చేలా కృషి చేయాలని అధికారులకు తెలిపారు. వివిధ పింఛన్లకు గల అర్హతలను వాటి విధివిధానాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సెర్ప్ డైరెక్టర్ (పింఛన్లు) గోపాల్ రావు డిఆర్డిఓ శ్రీనివాసరావు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఎంపీడీవోలు ఎంసీఎస్ లు, పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్లు పోస్టల్ అధికారులు సెక్షన్ అసిస్టెంట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరిగుంతంలో సిల్వ వెలుగు ఆరాధన కార్యక్రమం



**కొల్చారం,అక్టోబర్15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో గృహ వెలుగు సిలువ ఆరాధన కార్యక్రమం బుధవారం సాయంత్రం చిన్నగంపూర్ ఫాస్టేట్ ఇంచార్జ్ దైవ సేవకులు జకరయ్య,వరిగుంతం పాస్టర్ రాజయ్య,వరిగుంతం,ఫాస్ట్ ట్,మెంబర్లు ఆకుల పెంటయ్య సంపత్ కుమార్,స్టువర్డ్ నీరు దుర్గయ్య,కమిటీ మెంబర్లు పుట్లగళ్ల ఏవన్,స్త్రీల మైత్రి సెక్రెటరీలు ఆకులు లావణ్య కుట్లగుళ్ల సప్న, తిమ్మ గళ్ళ జ్యోతి,సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నగనాపూర్ దేవులపల్లి వరిగుంతం గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సిలువ చుట్టూ తిరుగుకుంటూ పాటలు పాడుకుంటూ క్యాండిల్స్ వెలిగించి గృహ వెలుగు సిలువ ఆరాధన కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

## శ్రీరాజరాజేశ్వర పిల్లల ఆసుపత్రి వైద్యుల సేవలతో బాలుడు కోలుకున్నాడు..



**రామాయంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర పిల్లల ఆసుపత్రి,కంటి ఆసుపత్రి వైద్యులు మరోసారి తమ వైద్య నైపుణ్యాన్ని చాటుకున్నారు.జ్వరంతో బాధపడుతూ,ప్రమాదకరంగా ప్లేట్లెట్స్ కౌంట్ తగ్గిన అఖిలేష్ అనే బాలుడిని విజయవంతంగా చికిత్స చేసి ఆరోగ్యవంతుడిగా మార్చారు.తీవ్ర జ్వరంతో ఆసుపత్రిలో చేరిన అఖిలేష్ పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉండగా,పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రదీప్ రావు పర్యవేక్షణలో వైద్య బృందం ప్రత్యేక చికిత్సా విధానాలతో సేవలు అందించారు.వైద్యుల కృషి ఫలితంగా బాలుడి ప్లేట్లెట్స్ కౌంట్ సాధారణ స్థాయికి చేరుకుంది.ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో బుధవారం బాలుడిని డిశ్చార్జి చేశారు.ఈ సందర్భంగా అఖిలేష్ తల్లిదండ్రులు మాట్లాడుతూ...తమ కుమారుడికి ఉత్తమ వైద్యం అందించి ప్రాణం కాపాడిన డాక్టర్ ప్రదీప్ రావు మరియు ఆసుపత్రి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పట్టణ ప్రజలు మాట్లాడుతూ...అత్యవసర సమయాల్లో శ్రీరాజరాజేశ్వర ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని,ఇటువంటి నిబద్ధత కలిగిన వైద్యులు రామాయంపేటకు గర్వకారణమని ప్రశంసించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థి..





రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని


**మందమర్రి,అక్టోబర్15 (సూర్యరేఖ)** శ్రీనగర్ (జమ్మూ కాశ్మీర్)లో ఈ నెల 6నుంచి 10వ తారీఖు వరకు నిర్వహిం చిన జాతీయస్థాయి ఎస్జిఎఫ్ అండర్19 ఫుట్ బాల్ ఎంపిక పోటీలలో మందమర్రి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న పి.మణి దీప్ పాల్గొని సత్తా చాటాడని ప్రిన్సిపాల్ సారా తస్నీం,పిడి చిన్నక్కలు బుధవారం ఒక ప్రకటనలు తెలి పారు.అలాగే రాష్ట్రస్థాయి అండర్-19 కబడ్డీ పోటీలకు ఆదర్శ పాఠశాల (కళాశాల) విద్యార్థిని శశిరేఖ ఎంపికైనట్లు తెలిపారు.ఇటీవల ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు మహబూబాబాద్ జిల్లాలో జరిగే పోటీల్లో ఉమ్మడి జిల్లా తరపున ఆడుతున్నట్లు తెలిపారు. ఆదర్శపాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో రాణించిన పి.మణిదీప్ ను, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శశిరేఖలను పాఠశాల అధ్యాపక బృందం అభినందించగా తోటి విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్లంపల్లి కొత్త కోర్టు భవనం ప్రారంభానికి లేఖ అందజేత..



**బెల్లంపల్లి,అక్టోబర్15(సూర్యరేఖ)** బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్,ని కలుసుకుని బెల్లంపల్లి నూతన కోర్టు భవనాన్ని ప్రారంభించాలని వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంకేం శివకుమార్ జనరల్ సెక్రెటరీ రవికుమార్ చేను లైబ్రేరియన్ నల్లుల సంగీత సీనియర్ న్యాయవాది సింగతి రాజేష్ మద్దిబోయిన శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

## తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అల్పాహారం పంపిణీ..




**బెల్లంపల్లి,అక్టోబర్15(సూర్యరేఖ)** భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా తాండూరు మండల్,కచలగట్టం గ్రామంలో తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేయబడింది.వారికి ఘన నివాళులు అర్పించగా,గ్రామ ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ... డాక్టర్ కలాం భారతీయ శాస్త్రవేత్త,రాజకీయవేత్త మరియు భారతదేశానికి 11వ రాష్ట్రపతి అని గుర్తుచేశారు.ఆయనను'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' మరియు'పీపుల్స్ ప్రెసిడెంట్'అని కూడా పిలుస్తారు. క్షిపణి అణ్వాయుధ కార్యక్రమాల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు.

సూర్య



# హాప్పీ హోమ్స్ కాలనీలో ఫుట్ పాత్ లపై వెలసిన దుకాణాలను తొలగించాలి

**కాలనీ వాసులు**



**రాజేంద్రనగర్,అక్టోబరు15 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ హాప్పీహోమ్స్ కాలనీ దక్కన్ ఏలైట్ హోటల్ నుంచి సెయింట్ ఆడమ్స్ హైస్కూల్ వరకు ఫుట్ పాత్,లను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని హాప్పీహోమ్స్ కాలనీ, గోల్డెన్ హైట్స్ కాలనీ,జన చైతన్య ఫేజ్-1,ఫేజ్-2 కాలనీల ప్రజలు కోరారు. ఇదే విషయమై వారు బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ శ్రీధర్, ట్రాఫిక్ ఎస్ఐ విఠల్ నాయక్,లను కాలనీకి పిలిపించి పరిస్థితిని వివరించారు. అనంతరం నాలుగు కాలనీల ప్రతి నిధులు డాక్టర్ జి.విజయభూషణం,సయ్యద్ హిదాయతుల్లా షఫీ,సర్ఫరాజ్ సిద్దిఖీ,ముజాహిద్ సికిందర్,సుజాత్ పటేల్,జుల్ఫీ,ఫారుక్ బాయ్,లతో పాటు పలువురు అధికారులకు వినతి పత్రం అందజేశారు.రోడ్డు కిరువైపుల ఉన్న ఫుట్ పాత్,పై కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ప్రతి రోజు ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు.నివాస ప్రాంతంమైన కాలనీలో హోటల్ ఏర్పాటు చేయ దానికి పనులు చేపడుతున్నారని,హోటల్ రాకుం డ అడ్డుకోవాలన్నారు.కాలనీలో భారీ వాహనాలు తిరుగుతున్నాయని,కారా?నలు పెట్టి వాహనాలను పార్కింగ్ చేసున్నారని అన్నారు. కాలనీలో చిన్న చిన్న డ్రైనేజీ పైపులైన్లు ఉన్నాయని హోటల్ రావడం వల్ల డ్రైనేజీ కాలువలు నిండి భూగర్భ డ్రైనేజీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు.

**చర్యలు తీసుకుంటాం..**

**డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి**

కాలనీ ప్రజలకు అసౌకర్యంగా మారిన దుకాణాల ను తొలగిస్తామని డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి తెలిపారు.దుకాణదారులకు రెండు రోజులు సమయం ఇస్తున్నామని,అంతలో వారు తట వారు ఫుట్పాత్లపై ఏర్పాటు చేసిన దుకణాలను తొలగించుకోవాలని ముందుకు వచ్చిన షెడ్డులను తీసేసుకోవాలన్నారు.లేనట్లయితే శనివారం ఫుట్పాత్ లపైకి వచ్చిన అన్ని నిర్మాణాలను దుకాణాలను తొలగించడం జరుగుతుందన్నారు. హోటల్ ను కూడా తొలగిస్తామని,నివాస ప్రాం తాలలో హోటల్ లకు అనుమతులు లేవన్నారు.

# రాజేంద్రనగర్‌లో మరోసారి బుల్డోజర్ల జోరు.. రూ.139కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా


## జనచైతన్య లేఔట్ ఫేజ్ 1,2లలో 4పార్కు స్థలాలకు హైడ్రా విముక్తి..

## 19878 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా..

## కబ్జాలకు పాల్పడిన అక్రమార్కులపై హైడ్రా కొరడా..







**రాజేంద్రనగర్,అక్టోబర్15(సూర్యరేఖ)**'హైడ్రా' ఆక్రమణదారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నది.. అక్రమ నిర్మాణాలపై దూకుడు పెంచింది. ఫిర్యాదు అందిన 24గంటల్లోగా యాక్షన్‌లోకి దిగుతున్నది.. రాజేంద్రనగర్?లో ప్రభుత్వ స్థలా లు పార్కుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది.సర్కిల్ పరిధిలోని బుద్వేల్ ఉప్పర్ పల్లి గ్రామాల్లోని జనచైతన్య లేఔట్ ఫేజ్ 1,2లలో ఆక్రమణలకు గురైన 4పార్కు స్థలాలకు హైడ్రా విముక్తి కల్పించింది. హైడ్రా అధికారులు బుల్డోజర్లు,జేసీబీలతో అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను తొలగించారు. 19878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. రూ.139 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి విడిపించింది. దాదాపు120 ఎకరాల్లో ఫేజ్ పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్ లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది.ఈ మేరకు బుధవారం కబ్జాలను తొలగించింది.ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను,రూమ్,లను హైడ్రా తొలగించి ంది.3వేలు,వెయ్యి గజాలు అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను నేలమట్టం చేసింది.వీటిల్లోని చెట్లను తొలగించిన అధికారులు స్థలం చుట్టూ ఫెన్సింగ్ పనులు చేపట్టారు. ప్రభుత్వ భూమి అన్న హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు.

# భూములు కోల్పోయిన రైతుల అభ్యర్థన మేరకు 363 జాతీయ రహదారి రీ సర్వే

**తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ**

**మందమర్రి,అక్టోబర్15(సూర్యరేఖ)** మందమర్రి మండల పరిధిలో నిర్మించిన 363 జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన పలువురు రైతులకు సరైన న్యాయం జరగడం లేదని వారి అభ్యర్థన మేరకు మరల రీసర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తహ సిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ తెలిపారు. బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ... గతంలో జరిగిన సర్వేలో కొన్ని తప్పులు ఉన్నాయని దీంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వాటిని సరిదిద్దాలని భూములు కోల్పోయిన యాజమానుల అభ్యర్థన మేరకు,జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ఇట్టి సర్వేను చేపట్టడం జరుగుతుంద ని ఆయన స్పష్టం చేశా రు.ఇట్టి సర్వేలో జాతీయ రహదారి నిర్మాణంలో భూమి కోల్పోయిన పలు వురు భూ యజమానుల కు సమాచారం ఇచ్చేం దుకు వారు అందుబాటు లో లేరని,వారి ఫోన్లు కూడ కలవడం లేదని



పలు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అందుబాటులో ఉన్నవారు తెలిసిన వారికి సమాచారం ఇవ్వగలరని కోరారు.వారం రోజుల లోపల నిర్వహించే సర్వే సమయంలో జాతీయ రహదారి నిర్మాణంలో మీరు కోల్పోయిన భూమి వద్ద సంబంధిత పత్రాలతో ఉండగలరని,మీ దగ్గరికే రెవెన్యూ అధికారులు వస్తారని తహసిల్దార్ తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి జాతీయ రహదారి 363 కింద భూములు కోల్పోతున్న రైతులు, భూయజమానులు వారి భూమిని రీసర్వే చేసే సమయంలో రెవెన్యూ సర్వే అధికారులకు సహకరించాలని తహసిల్దార్ కోరారు.

## ప్రతి ఒక్కరూ పోషణ ఆహారాన్ని తీసుకోవాలి..

**ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమారాణి**



**రాజేంద్రనగర్,అక్టోబర్15(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ పోషణ ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమారాణి అన్నారు.రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమారాణి,పాఠశాల ప్రిన్సిపల్ సుగణ,ఇతర టీచర్లు,అంగన్ వాడీ టీచర్లు ఎస్.లక్ష్మి,ఐ.లలిత,ఎం.సంగీత,టీచర్లు,బస్తీ దవాఖానా డాక్టర్ వినీత్,ఆశావర్కర్లు ఈ.మీనా,టీ.మీనాలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యంగా కిశోర బాలికలకు రక్తహీనత పరిశుభ్రత,సమతుల ఆహారం గురించి కిశోర బాలికలందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోషణమాసం ప్రతిజ్ఞను అందరితో చేయించారు.ప్రధానంగా హిమోగ్లోబిన్ కిశోరబాలికలకు చేయించారు.ప్రధానంగా కిశోర బాలికలకు ముఖ్యంగా ఆకుకూరలు పండ్లు,కూరగాయాలు,గుడ్లు,పాలు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఉమారాణి సూచించారు.

## కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్..

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మాజీ చేతుల మీదుగా బహుమతి ప్రధానం**



**మందమర్రి,అక్టోబర్15(సూర్యరేఖ)**మాజీ రాష్ట్రపతి, దేశ సైన్స్ పితామహు డు అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రముఖ తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మాజీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో లీడ్ ఇండియా ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మాజీ ముఖ్యఅతిథిగా హాజరై,కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అబ్దుల్ అజీజ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. జిల్లాలో రామకృష్ణాపూర్,మందమర్రి, మంచిర్యాల పట్టణాలలో గత 25 సంవత్సరాల నుండి విద్యారంగంలో అజీజ్ చేసిన సేవలను గుర్తించిన నిర్వాహకులు ఆయనను రాష్ట్ర అవార్డుకు ఎంపికయ్యా రు.ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ...గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని,దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.ఈ సందర్భంగా అజీజ్ కు తవక్కల్ విద్యాసంస్థల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిసి రిజర్వేషన్ బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు సిపిఐ

**జిల్లా నాయకులు చిరంజీవి**



**నాగిల్ గిద్ద,అక్టోబర్15 (సూర్యరేఖ)** బీసీల సంఘాల పిలుపుమేరకు ఈనెల 18న పిలుపునివ్వ డంతో ఈ బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని జిల్లా నాయకులు చిరంజీవి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వివక్షత చూపుతుందన్నారు. బీసీలకు 42 శాతం ఇవ్వాలన్నా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్ల వివక్షత చూపడం జరుగుతుందని ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలన్నారు.ఈనెల 18న జరిగే బీసీ సంఘాల పిలుపులో బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు కోరారు

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్





**100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలు సాధనపై మేథోమథనం..**
**సింగరేణి సుస్థిర భవిష్యత్‌కు విలువైన సూచనలు చేసిన విశ్రాంత ఉన్నతాధికారులు..**
**సంస్థ చరిత్రలో తొలిసారిగా వినూత్న కార్యక్రమం..**
**హాజరైన సంస్థ సీఎండీ,డైరెక్టర్లు**

**మందమర్రి,అక్టోబరు15(సూర్యరేఖ)** సింగరేణి ఉజ్వల భవిష్యత్,రానున్న రోజుల్లో సంస్థ ఉన్నతికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక కార్యక్రమాలపై ఇప్పటి వరకు యూనియన్లు,ఉద్యోగులు,అధికారుల నుంచి విలువైన సూచనలు స్వీకరించిన యాజ మాన్యం..ఇప్పుడు విశ్రాంత ఉన్నతాధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సింగరేణి భవిష్యత్ ప్రణాళికల్లో అనుభవజ్ఞులైన విశ్రాంత ఉన్నతాధికారుల సూచనలను స్వీకరిస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి.సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సి ఎండి ఎన్.బల రామ్ ఆదేశాల ప్రకారం సిపిపి హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లతో సింగరేణి సంస్థ డైరెక్టర్లు పదవీవిరమణ పొందిన డైరెక్టర్లచే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ లో జిఎం (సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన బుధవారం మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగంలో ఉన్న పోటీని తట్టుకుని భవిష్య త్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి,బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుం డా సింగరేణి సంస్థని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల,జనరల్ మేనేజర్ల అనుభవాలు సలహాలు ఎంతో ముఖ్యమని కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్ ) ఎల్.వి. సూర్యనారాయణ సింగరేణి సంస్థలో గల భూగర్భ ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి థర్మల్,సౌర విధ్యుత్ ఉత్పత్తి, సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.అనంతరం సింగరేణి సంస్థలో డైరెక్టర్,జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరెక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి, సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరెక్టర్లకు అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారా యణ, డైరెక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు,డైరెక్టర్ (పా)గౌతమ్ పోట్రు డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమ ల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరారెడ్డి,రిటైర్డ్ డైరెక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు ఏ.భాస్కర్ రావు,వి.బాలకోటి రెడ్డి,రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికే రెడ్డి, కే.గురవయ్య కే.వి.సీతారామరావు జిఎం(సిపిపి) ఏ.మనోహర్,కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు,సిపిపి,హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అధికారం కోసం ఉద్యమిద్దం

**రాజ్యాంగబద్ధంగా బీసీ జనాభా దామాస ప్రకారం 45 శాతం రిజర్వేషన్ కావాలి..**
**గత ప్రభుత్వాలు మనల్ని మోసం చేశాయి..**
**33శాతం రిజర్వేషన్ కూడా అందివ్వలేదు..**
**రాష్ట్రంలో 65శాతం బీసీ జనాభాకు కావలసిన రిజర్వేషన్ అవసరం..**
**ఉద్యమిస్తే పోయేదేమీ లేదు కొట్లాడుతూనే వస్తుంది..**
**ఆర్థిక సామాజిక విద్యా పరంగా తరతరాలుగా తుక్కబడడం జరిగింది..**
**జాతీయ రాష్ట్ర బీసీ కమిటీల పిలుపుమేరకు బంధు నిర్వహించాలి..**
**మరో తెలంగాణ ఉద్యమంలలా బీసీ ఉద్యమం రావాలి..**
**18న రాష్ట్ర బంద్ విజయవంతం చేద్దాం..**
**మెదక్ జిల్లా బీసీ నాయకులు మెట్టు గంగారం..**






**రామాయంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** బీసీ రాజ్య అధికారం కోసం మరో తెలంగాణ ఉద్యమంలా ఉద్యమించాలని మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం పిలుపునిచ్చాడు. 42 శాతం బీసీ రిజర్వేషన్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఎన్నికల రిజర్వేషన్ పై స్టే రావడం పట్ల రిజర్వేషన్లతో ఎన్నికలు ఆగిపోవడం విచారకరమన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం తరతరాలుగా బీసీలను అణచివేయడం జరుగుతుందన్నారు. దేశంరాష్ట్రంలోనూ అత్యధిక జనాభా గల బీసీలకు రాజ్యాంగబద్ధంగా భవిష్య త్తుగా 45 శాతం రిజర్వేషన్ అవసరమన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కోసం బిల్లుతేవడం ఆమోదించడం జరిగిందన్నారు.కానీ కొన్ని దుష్టశక్తులు అడ్డుకోవడం, కోర్టుకు వెళ్లడం నిలిపివేయడం జరిగిందన్నారు. గతంలో కూడా 33 శాతం రిజర్వేషన్ బీసీలకు అందకుండా జరిగిందన్నారు. ఇలాంటి కుట్రలను ఇక ముందు సహించేది లేదని,బీసీలంతా ఐక్యమత్యంతో శాతం రిజర్వేషన్ కోసం పోరాటాలన్నారు. జాతీయ బీసీ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్ ఈనెల18న జరగవలసిన రాష్ట్ర బంద్ బీసీలు అన్ని కుల సంఘాలు విద్యార్థి ప్రజా సంఘం నాయకులు వ్యాపార సంస్థలు సహకరించి బంద్ విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సుంకోజి దామోదర్ మాట్లాడుతూ...ఇదే సరైన సమయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బీసీలు అంత సహకరించి బిల్లు వచ్చే వరకు 42శాతం అందరు కలిసి పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం,మెదక్ బీసీ జేఏసీ అధ్యక్షులు పట్నం చంద్రశేఖర్ కోశాధికారి సుంకోజు దామోదర్ చారి ప్రధాన కార్యదర్శి భూమ కిషన్,మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు మామిడి సిద్ధరాములు మండల అధ్యక్షులు ఉడుత రాజేష్,మెదక్ యువజన అధ్యక్షులు పోచమ్మల గణేష్ ఉపాధ్యక్షులు చింతల శేఖర్ యువజన మండల అధ్యక్షులు అల్లాడి వెంకటేష్ రామాయంపేట పట్టణ అధ్యక్షులు మెదక్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు కుమ్మరి కుమార్,పద్మశాలి సంఘం నాయకులు మద్దెల రమేష్ మోహన్ పట్టణ సగర సంఘం అధ్యక్షులు అజయ్ సాగర్,వినయ్ సాగర్ రజక సంఘం నాయకులు నారాయణ,బీసీ జిల్లా నాయకురాలు పోచమ్మ అశ్విని శ్రీనివాస్ ప్రగతి ధర్మారం అధ్యక్షులు పీట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా టపాసుల షాపులను నిర్వహిస్తే చర్యలు..

**రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్15(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో అనుమతులు లేకుం డా టపాసుల షాపులను నిర్వహించరాదని సర్కిల్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి వెల్లడించారు.రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్ పల్లిలోని ఎస్4 అపార్టుమెంట్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా రూ.4 లక్షల టపాసులు తీసుకుని తెచ్చి పెట్టారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందగానే ఘటనా స్థలానికి వెళ్లి టపాసులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.ప్రజలు లేని చోట ఒక దుకాణం కానీ టపాసులకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే పెట్టాలని ఫైర్ సిబ్బంది అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.గతంలో ఎన్నోసార్లు చెప్పినా కూడా ఇలాంటి ప్రజలు ఉన్నచోట అను మతులు లేకుండా టపాసులు తీసుకొచ్చి పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి తెలిపారు.



## రూపాయి చారిత్రాత్మక పతనం



అంతర్జాతీయ ద్రవ్య మార్కె ట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడి పోయింది. రూపాయి చరిత్ర లోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88. 81కు పతన మయ్యింది. భారత్ పై అమెరికా వేసిన భారీ టారి ఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపా యిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణా మాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంత క్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ఠ స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపో వడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమ తులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

## మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు..



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. ఇక ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరోరోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. అయితే గత ఇరవై రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్ నేడు కూడా భారీగా పెరిగి బిగ్ షాకిచ్చాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.1,17,650 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధరపై నేడు రూ.500 పెరిగి రూ.1,18,150గా ఉంది. అలాగే నిన్న రూ.1,28,350 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధరపై నేడు రూ.540 పెరిగి రూ.1,28, 890కు చేరుకుంది. ఇక అటు వెండి ధర రూ.1000 పెరిగి కిలో రూ.2,07,000గా ఉంది. కాగా దాదాపు రెండు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇవే ఉన్నాయి.

## చెలరేగిన షమీ.. భారత సెలెక్టర్లకు దిమ్మతిరిగే కౌంటర్



ఆస్ట్రేలియా పర్యటనకు తనను ఎంపిక చేయని భారత సెలెక్టర్లకు వెటరన్ పేసర్, బెంగాల్ ఆటగాడు మహ్మద్ షమీ దిమ్మతిరిగే కౌంటరిచ్చాడు. ఇవాళ (అక్టోబర్ 15) ప్రారంభమైన రంజీ ట్రోఫీలో ఉత్తరాఖండ్‌పై 4 బంతుల్లో 3 వికెట్లు తీసి టీమిండియాకు అడేందుకు 100 శాతం అర్హుడినన్న సందేశం పంపాడు. షమీ తీసిన 3 వికెట్లలో రెండు క్లీన్ బౌల్డ్‌లు కాగా.. మరొకటి క్యాచ్ ఔట్. షమీతో పాటు ఇషాన్ పోరెల్ (15-3-40-3), సూరజ్ సింధు జైస్వాల్ (19-4-54-4) చెలరేగడంతో ఉత్తరాఖండ్ 72.5 ఓవర్లలో 213 పరుగులకే చాపచుట్టేసింది. ఉత్తరాఖండ్ ఇన్నింగ్స్‌లో భుపేన్ లాల్వాని (71) ఒక్కడే రాణించాడు. మిగతా ఆటగాళ్లలో కనీసం ఒక్కరూ 30 పరుగుల మార్కును తాకలేకపోయారు. ఇదిలా ఉంటే, గత కొంతకాలంగా షమీని భారత సెలెక్టర్లు ఉద్దేశపూర్వకంగా పక్కకు పెడుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఊహలకందని రీతిలో రాణించిన షమీ.. గాయం కారణంగా ఏడాదికాలం పాటు ఆటకు దూరంగా ఉన్నాడు. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఈ ఏడాది స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఆతర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా ఆడిన షమీ.. ఏడు నెలలుగా జట్టుకు దూరంగా ఉన్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించి, దేశవాలీ క్రికెట్‌లో రాణిస్తున్నా సెలెక్టర్లు షమీని పట్టించుకోవడం లేదు. అతను చివరిగా 2023 జూన్‌లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇటీవలి ఇంగ్లండ్ పర్యటనకు అతన్ని ఎంపిక చేస్తారని అంతా అనుకున్నారు. అయితే అలా జరగలేదు. తాజాగా ఆస్ట్రేలియా పర్యటనకైనా ఎంపిక చేస్తారని షమీ పూర్తి విశ్వాసంతో ఉన్నాడు. సెలెక్టర్లు ఈసారి కూడా పట్టించుకోలేదు. తాజాగా అతను ఆసీస్ పర్యటనకు ఎంపిక కాకపోవడంపై స్పందించాడు. ఫిట్‌నెస్ సాకుగా చూపిస్తూ నన్ను పక్కకు పెట్టారు. ఫిట్‌నెస్ లేకపోతే రంజీ ట్రోఫీలో ఎలా ఆడతానన్న అర్థం వచ్చేలా వ్యాఖ్యానించాడు. సెలెక్లరు?, కోచ్, కెప్టెన్ అనుకుంటేనే తాను జట్టులో ఉంటానని అన్నాడు. ఈ వాఖ్యలు చేసిన తర్వాత షమీ బంతితోనే సెలెక్టర్లను సమాధానం చెప్పాలని అనుకున్నాడు. అలాగే చేశాడు. ముమ్ముందైనా సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకుంటారో లేదో చూడాలి.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం





**ప్రజాసేవకే నా జీవితం అంకితం..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్15(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ లక్ష్మీగూడ బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నూతన భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైపులను పనుల కోసం జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు.అదే విధంగా పెండింగ్ లో ఉన్న పలు సీసీ రోడ్డు పనులు,భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులను దీంతో పాటు బృందావన్ కాలనీలోని పుల్లిగుట్ట నాలా పనులను పర్యవేక్షించారు.పనులను వీలు అయినంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నిత్యం ప్రజాసేవలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ జీవితాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్‌లో సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని బస్తీవాసులకు హామీ ఇచ్చారు.అన్ని బస్తీలలో కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ హనుమంత్ రెడ్డి అడికే శివ ధనరాజ్ సతీష్ రంజిత్ సింగ్ రజనీకాంత్,శ్రీకాంత్ రెడ్డి అనిల్ రాజు శంకర్ రెడ్డి,బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో కనీస మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం





**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్15(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్‌లో కనీస మౌలిక సదుపాయాలపై దృష్టి సారించడం జరుగుతుందని వెల్లడించారు.బుధవారం డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్ లో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా పూర్తి అయిన సీసీ రోడ్డు పనులను ఆయన మున్సిపల్ అధికారులు,బస్తీవాసులతో కలిసి పర్యటించి పరిశీలించారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డికి బస్తీ నాయకులు,స్థానికులు రోడ్డు పనులను పూర్తి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని వివరించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు.అవసరమైతే ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ సంతూగౌడ్ శ్రీకాంత్ రెడ్డి భూషణ్ మోహన్ దత్తు భాయ్ బాబు లాల్ ఆనంద్ అశోక్ రాజేష్ శేఖర్ మున్సిపల్ అధికారులు ఏఈ నరసింహ మూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ బస్తీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు..

**రైతులు " కాపాస్ " యాఫ్ డౌన్ లోడ్ చేసుకోవాలి**

**కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు**

**కమాన్ పూర్ :** ఇక నుండి పత్తి రైతులు దళారుల సమస్య లేకుండా నేరుగా తాము స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి పంటను కనీస మద్దతు ధరకు విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఇండియా ప్రకటించిన పంటల కనీస మద్దతు ధరల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం “కాపాస్” కిసాన్ యాఫ్ ను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ యాఫ్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లలో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాఫ్ ద్వారా సమీపంలోని ఏ జీన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఏ రోజు, ఏ సమయంలో కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందో స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులకు తెలియజేప్పడం జరుగుతుందన్నారు. ఈ అవకాశన్ని పత్తి రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పత్తి పంట కొనుగోళ్లకు సంబందించిన ఈ యాఫ్ గురించి.. స్లాట్ బుకింగ్ పద్ధతి గురించి రైతులకు తెలియజేసేందుకు మండలంలో ప్రచారం నిర్వహించడం కోసం వాల్ పోస్టర్లను అంటించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబందించిన సందేహాలు నివృత్తి చేసుకునేందుకు రైతులు ఏ. ఎం. సి కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, ఏ. ఎం. సి కార్యదర్శి ఈర్ల సురేందర్లతో పాటు మార్కెట్ కమిటీ కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.




## గడ్చిరోలి పోలీసుల భారీ విజయం
## ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పణ

**హైదరాబాద్ :** మావోయిస్టులపై పోరాటంలో మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు భారీ విజయం సాధించారు. ఎలాంటి రక్తపాతం లేకుండా, ఒకేసారి 61 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల వద్దకు వెళ్లి లొంగుబాటు విషయం చెప్పారు. ఆయనతో పాటు మరో 60 మంది ఆయుధాలు వీడతారని స్పష్టం చేశారు. అయితే మహారాష్ట్ర సీఎం దేవెంద్ర ఫడ్నవీస్ సమక్షంలోనే లొంగిపోతానని.. అప్పుడే తన లొంగుబాటు ప్రకటన చేయాలని కండీషన్ పెట్టారు.ఈ విషయాన్ని గడ్చిరోలి పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు తెలిపారు. మంచి కోసం తాను ఓ అడుగు ముందుకేశారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్, సోను అలియాస్ భూపతి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సాయుధ మార్గాన్ని విడిచిపెడుతున్న సందర్భంగా ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పించారు. ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపి జన జీవన స్రవంతిలోకి రావాల్సిన మల్లోజుల కోరిక నెరవేరింది. మల్లోజులతో పాటు 60 మందికి పైగా సహచర మావోయిస్టులు బుధవారం ఉదయం ఫడ్రవీస్ సమక్షంలో గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు.గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయంలో మావోయిస్టుల లొంగుబాటు జరిగింది. 61 మంది మావోయిస్టుల లొంగుబాటు అవుతున్నారని సీఎం, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు సీఎం ఫడ్నవీస్, పోలీసులకు తమ ఆయుధాలను సమర్పించారు. భూపతి అలియాస్ సోనుతో పాటు, మరో ఇద్దరు ప్రముఖ మావోయిస్టులు.. మొత్తం 61 మంది ఆయుధాలను వీడారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మహారాష్ట్ర వైపు ఉన్న దక్షిణ గడ్చిరోలి జిల్లాలోని దట్టమైన అడవిలో మావోయిస్టులు లొంగిపోవాలని నిర్ణయం ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. గడ్చిరోలి చరిత్రలో అతిపెద్ద లొంగుబాటు ఇది. అయితే మల్లోజుల వేణుగోపాల్ రావు పేరు ప్రముఖంగా వినిపించింది. ఎవరీయన మావోయిస్టు పొలిట్‌బ్యూరో సభ్యుడు మరియు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ భూపతి నక్సల్ ఉద్యమానికి కేంద్రంగా నిలిచారు. మూడు దశాబ్దాలకు పైగా పోలీసులు, భద్రతా బలగాలకు ముచ్చెమటలు పట్టించిన మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణలోని పెద్దపల్లికి చెందినవారు. మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో తండ్రి వెంకటయ్య పాల్గొన్నారు. చిన్ననాటి నుంచి తండ్రి ప్రభావం పిల్లలపై ఉండేది. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు పిలుపుతో ఉద్యమబాట పట్టారు. చదువు అయ్యాక అన్న పిలుపు మేరకు అడవిబాట పట్టి ఉద్యమంలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగిన మల్లోజుల మావోయిస్టు పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడు స్థాయికి చేరారు. మల్లోజుల మీద రూ.6 కోట్ల రివార్డ్ ఉందని గడ్చిరోలి పోలీసులు తెలిపారు.రాష్ట్ర మావోయిస్టు దళానికి నాయకత్వం వహించిన మల్లోజుల కొంతకాలం నుంచి ఆయుధాలు వీడాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గడ్చిరోలి పోలీసులను ఆశ్రయించి లొంగుబాటు గురించి చెప్పారు. ఆయన కండీషన్ మేరకు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా అక్కడ మల్లోజుల వేణుగోపాల్, 60 మంది లొంగిపోయారు. అభయ్ అనే పేరుతో మావోయిస్టు పార్టీ తరఫున లేఖలు విడుదల చేసేవారు. మావోయిస్టు పార్టీలో ఆయనను భూపతి, అభయ్, వివేక్ అనే పేర్లతో పిలిచేవారని సమాచారం.

## బెజ్జంకిలో వరి కొనుగోలు
## ప్రక్రికను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట :** బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రితం సీజన్ లో 12 వేల క్వింటాల పైగా వరి ధాన్యం కొన్నామని ఏఎంసి ప్రాంతంలో వరి కోతలు మొదలయ్యాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ఏఎంసి మొత్తం కలియ తిరిగారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం రాగానే గన్ని ల్లో నింపాలని ఆదేశించారు. తేమశాతం చెక్ చేశారు తేమశాతం వచ్చిన కూడా గన్ని లలో నింపట్లేదని అడగ్గా ధాన్యం అన్ లోడింగ్ మిల్లు కేటాయించ లేదని సెంటర్ సిబ్బంది తెలపగా, వెంటనే అన్ని వరిధాన్య కొనుగోలు కేంద్రాలకు ఆయా దగ్గరలోని రైస్ మిల్లను కేటాయించే ప్రక్రియను త్వరగా పూర్తి చెయ్యాలని. డీసీఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఏఎంసి లోపల శుభ్రంగా ఉంచాలనీ తాగునీటి వసతి, టార్పలిన్ కవర్లు, పాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో జిల్లా మొత్తం 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని రైతులు ఎవ్వరు దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్డేట్ చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రావని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం బెజ్జంకీ మండల కేంద్రంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బండి పల్లి మణెమ్మ ఇళ్లు పరిశీలిస్తూ బాగా కట్టుకుంటున్నారని ఎన్ని బిల్లులు వచ్చాయని కలెక్టర్ అడగ్గా 3 బిల్లులు 4 లక్షలు వచ్చాయనీ మొత్తం నిర్మాణం పూర్తి కాగానే ఫైనల్ క్యాప్చర్ చేస్తానని ఏ ఈ హౌసింగ్ కలెక్టర్ కి తెలిపారు. అలాగే బండి పల్లి రాజవ్వ ఇంటిని పరిశీలిస్తూ నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలని పే మెంట్ గూర్చి కలెక్టర్ అడగ్గా 2 బిల్లులు 2 లక్షలు అకౌంట్ లో పడ్డాయని స్లాప్ పే- మెంట్ క్యాప్చర్ చేశానని ఏ ఈ కలెక్టర్ కి తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సమస్యలు లేవని తప్పకుండా అకౌంట్ లో జమ అవుతాయని లబ్ధిదారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి


**గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిసికేషన్, పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## ఓటు బ్యాంక్ రాజకీయాలకోసమే రిజర్వేషన్ల చిచ్చు

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ లోని రాయల్ రేవ్ హోటల్ లో తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం మూలంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల మధ్య చిచ్చు పెట్టినట్లు అయిందని అన్నారు . ఓటు బ్యాంకు రాజకీయం కోసమే తెలంగాణలోని రాజకీయ పార్టీలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చేస్తున్న చర్యలను వ్యతిరేకించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో పిటిషన్ వేయగా బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకంగా ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పట్ల ఆయన స్పష్టత ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లకు, బిసి కులాలకు తాము ఎప్పుడు వ్యతిరేకం కాదని, రాజ్యాంగబద్ధంగా చట్టపరంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు కనువిప్పు కలగాలని ఉద్దేశంతోనే కోర్టును ఆశ్రయించామని ఆ అంశాన్ని సైతం రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.




## రెబల్ ఫ్యాన్స్ బీ రెడీ.. కాటేరమ్మ కొడుకు మళ్లీ వస్తున్నాడు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్ న్యూస్. రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న అభిమానులకు అదిరిపోయే ట్రీట్ రాబోతుంది. ప్రభాస్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్' మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. దీనికి సంబంధించి హొంబలే ఫిలిమ్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2023 డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రీ రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. 'సలార్' మాత్రమే కాకుండా ప్రభాస్ నటించిన 'ఈశ్వర్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'పౌర్ణమి' వంటి చిత్రాలు కూడా రీ రిలీజ్ కాబోతున్నట్లు తెలుస్తుంది.

## 19న అసలు సీక్రెట్ బయటపడుతుంది

సక్సెస్, ఫ్లాప్స్‌లతో సంబంధం లేకుండా ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యంగ్ బ్యూటీ శ్రీలీల.. తాజాగా తన ఇన్‌స్టా వేదికగా ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఓ స్టైలిష్ పోస్టర్ షేర్ చేస్తూ.. 'రెడీ.. స్టడీ.. ఫైర్.. ఏజెంట్ మిర్చిగా శ్రీలీల' అనే కోట్స్ పెట్టింది. ఇందులో బ్లాక్ కాస్ట్యూమ్, గాగుల్స్‌తో కనిపించిన శ్రీలీల లుక్ చూసి ఒక్కసారిగా షాక్ అవుతున్నారు ఫ్యాన్స్. అంతే కాకుండా.. ఈ పోస్ట్‌కు 'అక్టోబర్ 19న అసలు సీక్రెట్ బయటపడుతుంది' అనే క్యాప్షన్ జత చేయడంతో ఇది సినిమాకి సంబంధించిన పోస్టరా? లేక వెబ్ సిరీస్ ప్రమోషనా? అంటూ చర్చలు స్టార్ట్ చేశారు ప్రేక్షకులు. అయితే.. ఇండస్ట్రీ నుంచి అందుకున్న సమాచారం మేరకు ఇది ఓ హిందీ ప్రాజెక్ట్ అయ్యే అవకాశం ఉందట. ఈ ప్రాజెక్ట్‌తో శ్రీలీల పాన్ ఇండియా స్థాయిలో అడుగుపెట్టనున్నట్లు తెలుస్తుండగా.. ఇది ఆమె కెరీర్‌కు కీలక మలుపు కావచ్చని టాక్. ప్రజెంట్ ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. శ్రీలీల లుక్‌కు ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. కాగా.. అసలు ఏజెంట్ మిర్చి రహస్యం ఏంటీ.. అక్టోబర్ 19న ఏం జరగబోతున్నది అనేది త్వరలో తెలియనుంది.



## కాంతారను కాపాడిన కోర్టు తీర్పు



బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ ఇంకా థియేటర్ రన్ బలంగా కొనసాగిస్తూనే ఉంది. తెలుగులో నెమ్మదించినప్పటికీ మళ్లీ దీపావళికి పికప్ అవుతుందన్న నమ్మకం బయ్యర్లలో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా విడుదలకు ముందు కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన ధరల నియంత్రణ జిఓ మీద హొంబాలే ఫిలిమ్స్ తో పాటు మల్టీప్లెక్స్ అసోసియేషన్ కోర్టుకు వెళ్లడం, వాళ్లకు అనుకూలంగా వాయిదా తీర్పు రావడం చేసిన మేలు అంతా ఇంతా కాదు. ఇప్పటిదాకా శాండల్ వుడ్ లో కాంతారా చాప్టర్ 1 వసూలు చేసిన గ్రాస్ సుమారు 160 కోట్లకు పైనే ఉంటుందని అక్కడి ట్రేడ్ రిపోర్ట్. ఒకవేళ జిఓ యథాతథంగా అమలైపోయి టికెట్ రేట్ 200, 236 రూపాయలు మించకపోయి ఉంటే ఇప్పుడొచ్చిన మొత్తంలో కనీసం 50 కోట్లకు పైగా చిల్లు పడేదని ఓపెన్ గా చెప్పేస్తున్నారు. అంటే ఒక పెద్ద ఏరియాకు పాడుకున్నంత సొమ్ము ఇది. ఈ రకంగా చూసుకుంటే న్యాయస్థానం జడ్జ్ మెంట్ వల్ల కాంతారా చాలా పెద్ద ప్రయోజనం పొందింది. ఎందుకంటే బెంగళూరు మల్టీప్లెక్సుల్లో స్క్రీన్లు, వసతులను బట్టి 500 నుంచి 2000 రూపాయల దాకా టికెట్ రేట్లు ఉన్నాయి. అవన్నీ తగ్గించుకోవాల్సి వచ్చేది. తీర్పుకు ముందు దాన్ని పాటించారు కూడా. ఆ కొంత టైంలోనే జనాలు తక్కువ ధరల్లో ఎంజాయ్ చేశారు. అయితే కోర్టు ఇచ్చింది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. త్వరలో జరగబోయే వాయిదాలో సిద్దరామయ్య సర్కార్ తమవైపు వాదనలతో సిద్ధంగా ఉంది. ఒకవేళ అవి బలంగా ఉంటే జీవో మళ్లీ తిరగదోడే అవకాశాలు లేకపోలేదు.

## అలాంటి సీన్స్ చేయడానికి భయపడ్డాను

బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సోనమ్ బజ్వా వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తన ఖాతాలో వేసుకుంటుంది. ఇటీవల 'హౌస్‌ఫుల్-5' మూవీతో సూపర్ హిట్ అందుకుంది.ప్రస్తుతం 'ఏక్ దివానే కి దివానీయత్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హర్షవర్ధన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనమ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. "పంజాబ్‌లో అందరూ ఒకే అంటారా అని ఆలోచించి.. నేను బాలీవుడ్‌లో కొన్ని ఆఫర్‌లను వదులుకున్నాను.మా ఇంట్లో వాళ్ళు కూడా చూస్తారు కదా అనే మనస్తత్వం నాకు ఉంది. ఆ సమయంలో కిస్సింగ్ సీన్స్ చేయడానికి నేను చాలా భయపడ్డాను. ప్రజలు దానికి ఎలా స్పందిస్తారు? నన్ను మార్చిన నా కుటుంబం ఎలా స్పందిస్తారు? ఇది కేవలం సినిమా కోసమే అని నా కుటుంబం అర్థం చేసుకుంటుందా? అనే ప్రశ్నలు నా మనసులో చాలా మెదిలాయి. చాలా రోజులు అలాంటి ఆలోచనలతోనే సతమతమయ్యాను. రెండు సంవత్సరాల క్రితం నేను చివరికి మా అమ్మానాన్నలతో దీని గురించి మాట్లాడాను. దానికి వారు 'అవును, అది సినిమా కోసమే అయితే పర్వాలేదు' అని అన్నారు. అది విన్న తర్వాత నేను చాలా షాక్ అయ్యాను. ఆ తర్వాత నేను ఆలోచిస్తూనే ఉన్నాను. నేను వారితో ఎందుకు ముందుగా మాట్లాడలేదా? అని ఫీల్ అయ్యాను. చాలా ఆలోచనలు పెట్టుకొని దాని గురించి ప్రస్తావించడానికి కూడా నేను సిగ్గుపడ్డాను. కానీ వారు మాత్రం ఇది సినిమా కోసం కాబట్టి మాకు ఎటువంటి సమస్య లేదు నటించమని చెప్పారు. అందుకే అప్పటినుంచి ఎలాంటి పాత్రలైనా చేయాలని డిసైడ్ అయ్యాను. విభిన్న పాత్రలో నటించాలని ఉంది" అని చెప్పుకొచ్చింది.



## సాయితేజ్ పాన్ ఇండియా సినిమా

మెగాహీరో సాయితేజ్ నుంచి గత రెండేళ్లుగా ఎలాంటి సినిమా రాలేదు. 2023లో 'విరూపాక్ష'తో సక్సెస్ అందుకున్నప్పటికీ.. పవన్‌తో కలిసి నటించిన 'బ్రో' ఫ్లాప్ అయింది. మళ్లీ ఇన్నాళ్లకు 'సంబరాల ఏటిగట్టు' అనే మూవీతో రాబోతున్నాడు. సాయితేజ్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నారు. గ్లింప్స్ బట్టి చూస్తే మాస్ యాక్షన్ మూవీ అని క్లారిటీ వచ్చింది. అయితే విజువల్స్ అన్నీ 'కేజీఎఫ్'లో నరాచీని గుర్తుచేసేలా కనిపించాయి. సాయితేజ్ బాడీ బిల్డింగ్ అంతా బాగానే ఉంది. గ్లింప్స్‌లోనూ కథ ఎలా ఉండబోతుందనే రివీల్ చేశారు. లెక్క ప్రకారం గత నెలలోనే సినిమా రిలీజ్ చేస్తామని చాన్నాళ్ల క్రితం ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా జరుగుతూనే ఉంది. ఇప్పుడు కూడా గ్లింప్స్‌లో మూవీ రిలీజ్ డేట్ వేయలేదు. మరి ఈ ఏడాది తీసుకొస్తారా లేదంటే వచ్చే ఏడాది థియేటర్లలోకి మూవీ వస్తుందా అనేది చూడాలి?



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,